# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


లోపలి పేజీలో



వైభవంగా గంగాభవాని అమ్మవారికి లక్ష కుంకుమార్చన


ఏలూరు | సంపుటి:01 | సంచిక:110 | శనివారం | ఏప్రిల్ 19, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana


## ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. సెలవులపై కీలక నిర్ణయం

**ఏపీ మహిళా ఉద్యోగులకు తీపికబురు**

**సెలవులపై ప్రభుత్వం కీలక నిర్ణయం..ఉత్తర్వులు జారీ**



ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. మహిళా ఉద్యోగుల ప్రొబేషన్ ప్రకటనకు ప్రసూతి సెలవులను లెక్కించేందుకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారు ప్రసూతి సెలవులు తీసుకున్నా ప్రొబేషన్‌కు ఎలాంటి ఇబ్బంది ఉండదని ప్రభుత్వం తెలిపింది. ఈ సెలవులను లెక్క లోకి తీసుకొని ప్రొబేషన్ ప్రకటిస్తారన్న మాట.

మిగతా 2లో

## ప్రధాని మోదీ అమరావతి పర్యటన..ఆరుగురు మంత్రులతో నిర్వహణ కమిటీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాజధాని పనుల శంకుస్థాపన కోసం మే 2వ తేదీన ప్రధాని పర్యటన కోసం మంత్రులతో కూడిన ఆర్గనైజింగ్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రి కొల్లు రవీంద్రలతో కూడిన ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటైంది. ప్రధాని పర్యటన కోసం నోడల్ అధికారిగా జి.వీరపాండియన్‌ను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రధాని పర్యటన ఏర్పాట్లతో పాటు నిర్మాణ పనుల శంకుస్థాపన, పెట్టుబడుల ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఆర్గనైజింగ్ కమిటీ పర్యవేక్షించనుంది.మరోవైపు అమరావతి పనుల పునః ప్రారంభానికి మే రెండో తేదీన ప్రధాని మోదీ రానున్న దృష్ట్యా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. మోదీ సభకు సుమారు 5 లక్షల మంది పాల్గొనేలా, ప్రధాన వేదిక వద్ద 50 వేల మంది కూర్చునేలా, లక్ష మంది రోడ్ల వెంబడి నిలబడి ప్రధానికి స్వాగతం పలికేలా ప్లానే చేస్తున్నారు. మే 2న సాయంత్రం 4 గంటలకు అమరాతి పనులను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. సచివాలయం వెనక ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ వేదిక వద్ద నుంచే పనులను ప్రారంభించను న్నారు.మోదీ పర్యటన దృష్ట్యా వీఐపీలతో పాటు ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేందుకు 9 రహదార్లను గుర్తించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఏలూరు, ప్రకాశం సమీప జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 250 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో భారీ ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ప్రధాన వేదిక తూర్పు అభిముఖంగా ఉండనుంది. వర్షం పడినా కూడా ఇబ్బంది లేకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేస్తున్నారు. వీఐపీ పార్కింగ్‌కు 10 ఎకరాలు, వేదికల కోసం 28 ఎకరాలను అధికారులు కేటాయించారు.

## వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని డ్రామాలు ఆడుతున్నారు: సత్యకుమార్



**-టీటీడీ గోశాలలో వయసు రీత్యా, అనారోగ్యంతో 44 ఆవులు చనిపోయాయన్న సత్యకుమార్**

**-దాల్మియా సిమెంట్స్ నుంచి జగన్ కు హవాలా మార్గంలో రూ. 720 కోట్లు వచ్చాయన్న మంత్రి**

**-లిక్కర్ స్కామ్ లో అందరి పేర్లు బయటకు వస్తాయని వ్యాఖ్య**

## ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

**-భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు**

**-స్వాగతించిన పవన్ కల్యాణ్**

**-భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని వెల్లడి**

**-మన ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధృవీకరణ అవసరం లేదని వివరణ**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- భారతదేశపు అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రాని చోటు దక్కడాన్ని ఆయన స్వాగతించారు.

ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని, సనాతన ధర్మం ప్రాముఖ్య తను ఆయన ప్రముఖంగా ప్రస్తావిం చారు.భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని, దేశ సంస్కృతే దాని అసలు సిసలు ఆత్మ వంటిదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీమద్ భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనల నుంచి భరతముని నాట్యశాస్త్రం వరకు మన నాగరికత ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేనప్పటికీ, యునెస్కో



వంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు మన సమిష్టి విశ్వాసాన్ని, నమ్మకాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

మిగతా 2లో



## టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా: జపాన్ రోడ్‌షోలో రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:- తెలంగాణ రాజధాని హైదరాబాద్ అభివృద్ధికి జపాన్ రాజధాని టోక్యో నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన టోక్యోలో నిర్వ హిం చిన భారత్-జపాన్ భాగస్వామ్య రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత్, జపాన్ దేశాలు కలిసి ప్రపంచానికి ఒక అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. జపాన్ పర్యటనలో రేవంత్ రెడ్డి బృందం పలు దిగ్గజ కంపెనీలతో సమావేశమైంది. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి ఆహ్వా నించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. లైఫ్ సైన్సెస్, జీసీసీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అవకాశాలు పుష్క లంగా ఉన్నట్లు తెలిపారు. ఈవీ, టెక్స్‌టైల్స్, ఏఐ, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులను ఆహ్వానించారు.

## 100 కేసులు పెట్టినా భయపడను: భూమన కరుణాకర్ రెడ్డి



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు చనిపోయాయని అసత్య ప్రచారం చేశారంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. బీజేపీ నేత, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో భూమన మాట్లాడుతూ... ఒక్క కేసు కాదు, ఇలాంటివి మరో 100 కేసులు పెట్టుకున్నా తాను భయపడనని అన్నారు. వ్యక్తిగత దాడులు, వ్యక్తిత్వ హననాలు చేస్తే భయపడతాం అనుకుంటే అది మీ భ్రమ మాత్రమేనని చెప్పారు. మీ తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటానని... ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

మీరు పెట్టే కేసుల వల్ల తాను ధర్మం వైపు నిలబడకపోవడం అనేది జరగదని భూమన అన్నారు. విద్యార్థి దశ నుంచే పోరాటాలు చేశానని... ఏ తప్పు జరిగినా తాను నిలదీస్తూనే ఉంటానని చెప్పారు. తప్పుడు హామీలు ఇచ్చి మీరు అధికారంలోకి వచ్చారని... 10 నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని అన్నారు. మీ పాలనలో జరిగే తప్పులను ప్రశ్నించకపోతే అది పాపం అవుతుందని వ్యాఖ్యానించారు. దేవుడిని అడ్డం పెట్టుకుని మీరు చేస్తున్న రాజకీయాలను హిందువులు, రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.



## రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి: రఘురామకృష్ణ రాజు

**-గుంటూరులోని రియలెస్టేట్ వెంచర్ లో రతన్ టాటా విగ్రహాన్ని ఆవిష్కరించిన రఘురామ**

**-రతన్ టాటా గొప్ప మానవతావాది అని కొనియాడిన డిప్యూటీ స్పీకర్**

**-ఆయనకు భారతరత్న ఇవ్వాలని నాలుగేళ్ల క్రితమే మోదీకి లేఖ రాశానని వెల్లడి**

## బెట్టింగ్ యాప్‌లపై ఉక్కుపాదం మోపుతాం: మంత్రి నారా లోకేష్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- బెట్టింగ్ యాప్‌లపై ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎక్స్‌లో పెట్టిన ఒక పోస్టుపై లోకేష్ తీవ్రంగా రియాక్టయ్యారు. బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామన్న లోకేష్.. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేదానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానం గా ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని, బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. అనేక మంది బెట్టింగ్



యాప్‌లకు ఆకర్షితులై ఆర్థికంగా దెబ్బతింటున్నారని, ఇటువంటి పరిస్థితి నుంచి వారిని కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బెట్టింగ్ యాప్‌లలో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు."బెట్టింగ్ యాప్‌లు జీవితాలను నాశనం చేస్తున్నాయి. జూదానికి బానిసైన యువత నిరాశ లోకి నెట్టబడుతున్నారని నేను వందలాది హృదయ విదారక ఘటనలు వింటున్నాను. ఇది ఆపాలి. దీర్ఘకాలిక పరిష్కారం ఏమిటంటే నిరంతర అవగాహన, ఇంకా.. బెట్టింగ్ యాప్‌లపై కఠినంగా వ్యవహరించడం. మొత్తం దేశానికే ఒక ఉదాహరణగా నిలిచే సమగ్ర బెట్టింగ్ వ్యతిరేక విధానంపై కృషి చేస్తున్నాం. ఈ ముప్పును అంతం చేయడానికి అన్ని చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తాము." అని పోస్టులో లోకేష్ చెప్పారు.

## రాబోయే 3 రోజుల్లో రాష్ట్రంలో పిడుగులతో వర్షాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- వాతావరణ అనిశ్చితి ప్రభావంతో ఓ వైపు ఎండలు, మరోవైపు వర్షాలతో రాష్ట్రంలో భిన్న వాతావరణం నెలకొంది. పగటి పూట భానుడు నెత్తిన నిప్పుల కుంపటిని తలపిస్తున్నాడు. ఈ వేసవి చాలా హాట్ అన్న అంచనాలు నిజం చేస్తూ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు సాయంత్రం కాగానే వాతావరణం చల్లబడిపోతోంది. హోరు గాలితో మొదలై చిటపట చినుకులు కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, పిడుగులతో వర్షాలు పడుతున్నాయి.పిడుగులతో పాటు తేలికపాటి వర్షాలు: వాతావరణ అనిశ్చితి ప్రభావంతో రాబోయే 3 రోజుల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశ ముందని వాతావరణ విభాగం తెలిపింది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య జిల్లాల్లో పిడుగులతో పాటు తేలికపాటి వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు,

మిగతా 2లో

## గ్రూప్-1 పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలి

**-సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత లేఖ**

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. గ్రూప్-1 పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో డిమాండ్ చేశారు. గ్రూప్-1 నిర్వహించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగుల జీవితాలు అగాధంలోకి నెట్టివేయబడ్డాయని కవిత ఆరోపించారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకం లేమి తేటతెల్లమైందని కూడా అన్నారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీ లోపించిందని ఆరోపణలు చేశారు. యువత జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడడం ఆక్షేపనీయమని మండిపడ్డారు. గ్రూప్ -1 పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై



అభ్యర్థుల్లో అనేక సందేహాలు ఉన్నాయని చెప్పారు.

మిగతా 2లో

## ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్ :ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో 22 మంది మావోయిస్టులు సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో 12 మందిపై రూ. 40 లక్షల రివార్డు ఉందని సుక్మా పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ వెల్లడించారు. వీరంతా పలు హింసాత్మక, విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నట్లు తెలిపారు.లొంగిపోయిన వారిలో మావోయిస్టు మిలిటరీ డిప్యూటీ కమాండర్ ముచాకి జోగా, అతని భార్య, స్క్వాడ్ సభ్యురాలు ముచాకీ జోగి ఉన్నారని తెలిపారు. వీరిపై రూ. 8 లక్షల రివార్డు ఉంది. మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యులు దేవే, దుధి భుద్రాలపై ఒక్కొక్కరిపై రూ. 5 లక్షల రివార్డు ఉందని తెలిపారు.మరో ఏడుగు రిపై రూ. 2 లక్షల రివార్డు, ఒకరిపై రూ.50 వేల రివార్డు ఉందని వెల్లడించారు. వీరందరికీ ఒక్కొక్కరికి రూ. 50,000 ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడిం చారు. వీరికి ప్రభుత్వ పునరావాస పథకాన్ని వర్తింపజేస్తామని అన్నారు.

## ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కూడా మహిళా దినోత్సవం రోజున ప్రకాశం జిల్లా మార్కాపురంలో ప్రసూతి సెలవుల అంశంపై క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో ఇకపై ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ఎన్ని కాన్పు లైనా ప్రసూతి సెలవులు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గతంలో తానే జనాభా నియంత్రణ పాటించాలని చెప్పిన విషయాన్ని గుర్తు చేసిన ముఖ్యమంత్రి.. అయితే భవిష్యత్తు ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రంలో జనాభా పెరగాల్సిన అవసరం ఉందని తానే ఇప్పుడు చెబుతున్నానన్నారు. 'ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు ఇద్దరి వరకే ప్రసూతి సెలవులిస్తున్నాం. ఇకపై ఎంత మంది పిల్లలకైనా ప్రసూతి సెలవులు ఇస్తాం. ఇతర ప్రయోజనాలనూ కల్పిస్తాం' అన్నారు. అందుకే ఎంతమంది పిల్లలను కన్నా సరే ప్రభుత్వ మహిళా ఉద్యోగుల ప్రయోజనాలకు ఇబ్బంది కలగకుండా చూస్తానన్నారు. దేశం కోసం గతంలో అలా చెప్పాల్సి వచ్చింది. ఇప్పుడు పరిస్థితులు మారాయి. పిల్లలను కనాలని చెబుతున్నాను.

## ప్రధాని మోదీ అమరావతి పర్యటన..ఆరుగురు మంత్రులతో నిర్వహణ కమిటీ

మొదటిపేజీ తరువాయి

నాలుగు హెలీప్యాడ్లు: పీఎం మోదీతో పాటు ప్రముఖుల కోసం 4 హెలీప్యాడ్లు అవసరం కాగా, సచివాలయం ఎదుట ఇప్పటికే మూడు హెలీప్యాడ్లు ఉన్నాయి. వీటికి అదనంగా మరొకటి రెడీ చేస్తున్నారు. హెలీప్యాడ్ నుంచి వేదిక వరకు ఇరు వైపులా రైతులు, మహిళలు నిలబడి పీఎం మోదీకి పూలు చల్లుతూ స్వాగతం పలకనున్నారు.

## ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూర దృష్టి, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిబద్ధత వల్లే భారత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సారాంశానికి ప్రపంచ వేదికపై తగిన గౌరవం లభిస్తోందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. వారి నాయకత్వంలో భారతదేశపు గొప్పతనం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. భారతీయ కీర్తి ప్రతిష్టలను, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భావి తరాలకు అందించేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## గ్రూప్-1 పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి

ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్ నెంబర్ల కేటాయింపుతో గందరగోళం చోటుచేసుకుందని చెప్పారు.

21,075 మంది మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యారని టీజీపీఎస్సీ ప్రకటించిందని... ఫలితాలు ప్రకటించే సరికి ఆ అభ్యర్థుల సంఖ్య 21,085 మందికి ఎలా చేరిందని...ఈ పది మంది అభ్యర్థుల సంఖ్య ఎలా పెరిగిందని ప్రశ్నించారు. బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేసినా కూడా అభ్యర్థుల హాజరు విషయంలో ఎందుకు వ్యత్యాసాలు ఏర్పడ్డాయనేది వెల్లడించాలని కోరారు. సదరు అభ్యర్థులు నిజంగానే మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యారా?, లేదంటే తర్వాత వారిని తెచ్చి చేర్చారా అనే సందేహం మిగతా అభ్యర్థుల్లో నెలకొందని చెప్పారు.

గ్రూప్ 1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనంపైనా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. దేశంలోని ప్రముఖ యూనివర్సిటీల ప్రొఫెసర్లతో వ్యాల్యుయేషన్ చేయిస్తామని తొలుత టీజీపీఎస్సీ ప్రకటించిందని... కానీ రిటైర్డ్ ప్రొఫెసర్లతో మూల్యాంకనం చేయించడంపైనా అభ్యర్థుల్లో అనుమనాలున్నాయని లేఖలో పేర్కొన్నారు.''రాష్ట్రవ్యాప్తంగా 45 సెంటర్లలో గ్రూప్ 1 పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించిన టీజీపీఎస్సీ తర్వాత ఒక సెంటర్‌ను పెంచింది. కేవలం రెండు పరీక్ష కేంద్రాల్లో మెయిన్స్ పరీక్షలకు హాజరైన రెండు కోచింగ్ సెంటర్లకు చెందిన 71 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు అర్హత సాధించడం వెనుక ఏదో జరిగి ఉందని అభ్యర్థులు అనుమానాలు ఉన్నాయి. ఆ రెండు పరీక్ష కేంద్రాల్లో 71 మంది ఉద్యోగాలకు ఎంపికైనది నిజమేనని టీజీపీఎస్సీ కూడా అంగీకరించింది. అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న ఆందోళన ధర్మబద్ధమని హైకోర్టు కూడా గుర్తించి నియామకాల ప్రక్రియకు బ్రేకులు వేసింది. నీళ్లు - నిధులు - నియామకాలు అనేవి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యమనే విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గుర్తించాలి'' అని కవిత లేఖలో పేర్కొన్నారు.

## రాబోయే 3 రోజుల్లో రాష్ట్రంలో పిడుగులతో వర్షాలు

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులు పడటంతో పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశముందని పేర్కొంది.36 ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు: మరోవైపు గురువారం(17/04/2025) నంద్యాల జిల్లా గోస్పాడు, రుద్రవరంలో 42.1 డిగ్రీలు, వైఎస్సార్ జిల్లా వేంపల్లెలో 41.5, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 41.4, కర్నూలులో 40.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. 36 ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయని వెల్లడించింది.

## ఉస్మానియా ఆస్పత్రి వైద్యులపై సీఎం రేవంత్ ప్రశంసలు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ వైద్యులను ప్రశంసిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ చేశారు. 'నేను రానుబిడ్డో సర్కారు దవాఖానకు'.. అన్న నానుడిని ఉస్మానియా ఆస్పత్రి వైద్యులు తిరగరాశారని రాసుకొచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు తలచుకుంటే అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలరని రుజువు చేశారని అన్నారు. ఇటీవల షిర్డీకి వెళ్తున్న క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురైన ఏపీకి చెందిన 22 ఏళ్ల యువకుడిని చేర్చుకునేందుకు ప్రైవేట్ హాస్పిటల్ సిబ్బంది నిరాకరించడంతో అతడి కుటుంబ సభ్యులు ఉస్మానియాకు తరలించారు. అక్కడ వైద్యులు యువకుడిని అడ్మిట్ చేసుకుని శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం ఆ యువకుడు కోలుకున్నాడు. ఇందుకు సంబంధించి ఓ దినపత్రికలో వచ్చిన కథనంపై సీఎం తాజాగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా రెస్పాండ్ అయ్యారు. ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిన ఉస్మానియా వైద్యులు డాక్టర్ రంగా అజ్మీరా, డాక్టర్ విక్రమ్ బృందం ఆదర్శంగా నిలిచారని అభినందించారు.

## 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయండి -కర్ణాటక ముఖ్యమంత్రికి రాహుల్ గాంధీ లేఖ

**విద్యా వ్యవస్థలో దళిత, ఆదివాసీ వర్గాల విద్యార్థులు వివక్ష ఎదుర్కొంటున్నారన్న రాహుల్ గాంధీ**

**అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టం మరే బిడ్డా ఎదుర్కోకూడదన్న రాహుల్ గాంధీ**

**ఇలాంటి హత్యలకు ఇకనైనా ముగింపు పలకాలన్న రాహుల్ గాంధీ**



న్యూఢిల్లీ:విద్యావ్యవస్థలో బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కోకుండా ఉండేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు లేఖ రాశారు. మన విద్యా వ్యవస్థలో నేటికీ దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు వివక్షను ఎదుర్కొంటుండటం సిగ్గుచేటని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను విశ్వసిస్తున్నానని రాహుల్ గాంధీ అన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్ష కారణంగా ఎంతో భవిష్యత్తు ఉన్న రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి యువత ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి విషాదకర ఘటనలకు ఇకనైనా ముగింపు పలకాలని ఆ లేఖలో రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు.

## రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి: రఘురామకృష్ణరాజు

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు:-



దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటాను అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో గౌరవించాలని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కోరారు. గుంటూరులోని ఓ రియలెస్టేట్ సంస్థ నూతన వెంచర్ లో రతన్ టాటా విగ్రహాన్ని రఘురామ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదని, గొప్ప మానవతావాది అని కొనియాడారు. విద్య, వైద్య రంగాల్లో రతన్ టాటా ఎనలేని సేవలను అందించారని రఘురామ అన్నారు. దేశానికి, దేశ ప్రజలకు ఆయన అందించిన సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకోవాలని చెప్పారు. రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని తాను నాలుగేళ్ల క్రితమే ప్రధాని మోదీకి లేఖ రాశానని తెలిపారు. ఆయనకు భారతరత్న ఇచ్చినా, ఇవ్వకపోయినా... ప్రతి భారతీయుడి గుండెలో ఆయన రత్నమేనని అన్నారు. ఏ రియలెస్టేట్ వెంచర్ లోనైనా దేవుళ్ల విగ్రహాలు పెడతారని... ఇక్కడ మాత్రం రతన్ టాటా విగ్రహాన్ని పెట్టారని అభినందించారు.

## వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని డ్రామాలు ఆడుతున్నారు: సత్యకుమార్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైసీపీ నేతలపై బీజేపీ నేత, ఏపీ మంత్రి సత్యకుమార్ మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. టీటీడీ గోశాల వంటి సున్నితమైన అంశాన్ని కూడా వైసీపీ నేతలు రాజకీయాల్లోకి లాగారంటూ ఆయన మండిపడ్డారు. గత మూడు నెలల కాలంలో 44 ఆవులు చనిపోయాయనేది నిజమేనని... వయసు రీత్యా, అనారోగ్య కారణాలతో అవి మృతి చెందాయని చెప్పారు. వేల ఆవులు ఉన్న చోట ఇలాంటి మరణాలు సహజమేనని అన్నారు. గోశాలలో ఏం జరుగుతోందో చూపిస్తాం రమ్మంటే రాకుండా వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. మడకశిరలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. క్విడ్ ప్రోకోలో భాగంగా దాల్మియా సిమెంట్స్ నుంచి జగన్ కు హవాలా మార్గంలో రూ. 720 కోట్లు వచ్చాయని... అందుకే దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని సత్యకుమార్ అన్నారు.

మదనపల్లిలో రికార్డుల దహనం కేసులో కూడా అన్ని విషయాలు బయటకు వస్తాయని చెప్పారు. తిరుమల కల్తీ నెయ్యి, వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ లో ఎవరెవరు ఉన్నారో అందరి పేర్లు బయటకు వస్తాయని అన్నారు. కోడికత్తి, బాబాయ్ గుండెపోటు విషయాల్లో వైసీపీ ఎలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేసిందో అందరికీ తెలుసని

**లిక్కర్ స్కాంపై సమగ్ర విచారణ: మంత్రి అనగాని**



మడకశిరలో 50 ఎకరాల్లో డిఫెన్స్ పరిశ్రమ రాబోతోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఒకే రోజు 4 కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభించి మరో 3 సబ్ స్టేషన్ల ఏర్పాటుకు మంత్రులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములపై, మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం... లిక్కర్ స్కాంపై సమగ్ర విచారణ జరుపుతున్నామని చెప్పారు. పీ4 లాంటి అద్భుతమైన కార్యక్రమంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. అభివృద్ధి దిశగా జిల్లాను ముందుకు నడుపుతున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు..



## హైదరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో వర్షం

**అబిడ్స్, నాంపల్లి, బంజారాహిల్స్ సహా పలు ప్రాంతాల్లో వర్షం**

**నగరంలో జలమయమైన రహదారులు**

**నగర కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల ఇబ్బందులు**

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తోంది. అబిడ్స్, నాంపల్లి, బంజారాహిల్స్, మాదాపూర్, చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపురం, గాంధీభవన్, కార్వాన్, కుత్బుల్లాపూర్, మియాపూర్, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, సికింద్రాబాద్, గాంధీ ఆసుపత్రి, మెట్టుగూడ తదితర ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది.పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో వాహనదారులు ట్రాఫిక్ జామ్‌ల కారణంగా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, నాగర్ కర్నూలు, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## తువాలులో చారిత్రక ఘట్టం... దేశపు తొలి ఏటీఎం ప్రారంభించిన ప్రధాని




**పసిఫిక్ దీవి తువాలులో తొలి ఏటీఎం కేంద్రం ఏర్పాటు**

**ప్రారంభోత్సవానికి స్వయంగా హాజరైన ప్రధాని ఫెలెటి టెయో**

**దేశ చరిత్రలో ఇది కీలక మైలురాయి అని వెల్లడి**

**సముద్ర మట్టం పెరుగుదలతో దేశం కనుమరుగయ్యే ప్రమాదం**

**సంస్కృతి పరిరక్షణకు డిజిటల్ దేశంగా మారే ప్రయత్నాలు**

పసిఫిక్ మహాసముద్రంలోని చిన్న ద్వీప దేశం తువాలులో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశ చరిత్రలోనే మొట్టమొదటి ఏటీఎం (ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్) సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ అరుదైన కార్యక్రమానికి ఆ దేశ ప్రధాని ఫెలెటి టెయో స్వయంగా హాజరై, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం విశేషం. ఏప్రిల్ 15న జరిగిన ఈ ప్రారంభోత్సవం, తువాలు దేశానికి ఒక గొప్ప విజయంగా నిలిచింది.ఆస్ట్రేలియా, హవాయి మధ్య ఉన్న తొమ్మిది దీవుల సమూహమే తువాలు.

సుమారు 11,200 మంది జనాభా, కేవలం 10 చదరపు మైళ్ల విస్తీర్ణంతో ఇది ప్రపంచంలోని అతి చిన్న దేశాలలో ఒకటిగా ఉంది. ఇన్నాళ్లకు ఇక్కడ తొలి ఏటీఎం ఏర్పాటు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశ ప్రధాని ఫెలెటి టెయో మాట్లాడుతూ, ఇది దేశ చరిత్రలో చెప్పుకోదగ్గ మైలురాయి అని పేర్కొన్నారు. మార్పునకు ఇది కీలకమైన ముందడుగు అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. నేషనల్ బ్యాంక్ ఆఫ్ తువాలుకు పసిఫిక్ టెక్నాలజీ లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారం అందించి ఈ ఏటీఎంను ఏర్పాటు చేసింది.మరోవైపు, తువాలు తీవ్రమైన పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పెరుగుతున్న సముద్ర మట్టాల కారణంగా దేశ భూభాగం క్రమంగా కనుమరుగవుతోంది. ఇప్పటికే రాజధాని ప్రాంతంలోని 40 శాతం మేర సముద్రంలో కలిసిపోయిందని నివేదికలు చెబుతున్నాయి.

ఇదే పరిస్థితి కొనసాగితే ఈ దశాబ్దం చివరి నాటికి దేశం పూర్తిగా నీట మునిగిపోయే ప్రమాదం ఉందని, గ్లోబల్ వార్మింగ్‌కు బలయ్యే తొలి దేశంగా తువాలు నిలవనుందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో, తమ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు తువాలు ప్రభుత్వం రెండేళ్ల క్రితమే ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశాన్ని డిజిటల్ రూపంలో భద్రపరిచేందుకు, 'డిజిటల్ నేషన్'గా మారేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. భౌతికంగా తువాలు కను మ రుగైనా, మెటావర్స్ వంటి అధు నాతన సాంకేతికత ద్వారా తమ దేశ ప్రకృతి అందాలను, ప్రజల జీవనశైలిని ప్రపంచ పర్యాటకులు వీక్షించేలా ఏర్పా ట్లు చేస్తోంది. ఈ క్రమంలో, దేశంలో తొలి ఏటీఎం ఏర్పాటు కావడం, డిజిటల్ దిశగా పడుతున్న అడుగుల్లో ఒకటిగా భావిస్తున్నారు.



# నేడే స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

**ఈ నెల ఇ -చెక్ అనే థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలి..**

**షాపులు,ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్ ను పూర్తిగా సేకరించాలి**

**అన్ని శాఖలు సమన్వయం తో పనిచేసి విజయవంతం గా స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ను నిర్వహించండి...**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



ప్రజాభుమిప్రతినిధి,చిత్తూరు:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం ను స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం గా ప్రకటించిందని,ఈ మాసం మూడో శనివారం పారిశుద్ధ్యం పరిశుభ్రతను పెంపొందించేందుకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ను అందరి భాగస్వామ్యం తో విజయ వంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు..

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి మాసం మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ నిర్వహణపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖల జిల్లా అధికారులు,ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు,ఎంపీడీఓల కు తమ దిశా నిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతి మాసం ఒక ఇతివృత్తంతో కార్యక్రమాల నిర్వహణ చేపట్టడం జరుగుతున్నదని,ఏప్రిల్ మాసంలో మూడవ శనివారమైన 19 తేదీ న ఇ -చెక్ అనే ప్రధాన అంశం గా కార్యక్రమాలునిర్వహించాలనన్నారు. ఇ - చెక్ అంటే అని మున్సిపాలిటీలు,గ్రామీణ ప్రాంతాలలోని ఇల్లు దుకాణాలలో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పూర్తిగా సేకరించి రీ యూస్ చేయడం.ఇందుకు షాపులు, ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్ ను పూర్తిగా సేకరించాలనన్నారు. ఈ వేస్ట్ ని సేకరించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు బాధ్యతలు అప్పగించడం జరిగిందనన్నారు. మన రోజు వారీ జీవితంలో స్వచ్ఛత అనేది భాగం కావాలనన్నారు. ఇ చెక్ అనే అంశం నకు సంబంధించిన పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామ,వార్డు సచివాలయ పరిధిలో ప్రజా ప్రతినిధులు,ప్రజల భాగస్వామ్యం తో స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి శాఖ లో స్వర్ణ ఆంధ్రహ స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమాలను నిర్వహించాలని,ఇందుకు సంబంధించిన వివరాలను స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర యాప్ లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా సుబ్రమణ్యం నియామకం

ప్రజాభూమి, వేంపల్లె



కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు గా వేంపల్లె కు చెందిన డాక్టర్ సుబ్రమణ్యం ఎన్నికయినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం వేంపల్లె లో నూతనంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం ను శాలువ, పూలదండలతో సన్మానించారు. అనంతరం పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తులసి రెడ్డి ఆయనకు సూచించారు. అనంతరం డాక్టర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ వైద్య వృత్తి చేస్తూనే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమం లో అంకిత భావంతో, క్రమ శిక్షణతో పాల్గొనే వాడినని అన్నారు. పార్టీ గుర్తించి జిల్లా ఉపాధ్యక్షులు గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయనను అభినందించిన వారిలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి నాథ్, నాగరాజు, రమణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేవైఎం ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణ, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ ల పిలుపు మేరకు శుక్రవారం బీజేవైఎం ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీజేవైఎం సత్యసాయి జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి అధ్యక్షతన నేషనల్ హెరాల్డ్ స్కాం నిరసనగా పట్టణంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రపటాలను ఊరేగించారు. అనంతరం పట్టణంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డిలు మాట్లాడుతూ, దేశభక్తుల ముసుగులో దేశాన్ని దోచుకున్నారని, అందులో ప్రధాన భూమిక కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీమేనని ఆరోపించారు. కిందిస్థాయి నాయకులు అగ్ర నేతలను అనుసరిస్తూ భారతదేశాన్ని దోచుకుంటున్నారని పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ స్కాం ద్వారా రూ. 2000 కోట్లు మనీలాండరింగ్ ద్వారా దారి మళ్లించడం జరిగిన ఇలా చెప్పుకుంటూ పోతే అనేక స్కామ్ లు కాంగ్రెస్ నాయకులు చేశారని విమర్శించారు. స్కాం లు అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే స్కాములుగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారం రివాజు గా మారిందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న స్కాములను భరించలేక దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లో ప్రజలు ఆ పార్టీని ఓడించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఓటు బ్యాంకు రాజకీయాలు,స్కాముల రాజకీయాలు మానకపోతే భవిష్యత్తులో ఎక్కడా ఒక సీటు కూడా కాంగ్రెస్ పార్టీ గెలవలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, బిజెపి పట్టణ అధ్యక్షురాలు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు చక్రపాణిరెడ్డి, లేపాక్షి మండల అధ్యక్షులు నరసింహామూర్తి, చిలమత్తూరు మండల అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, పరిగి మండల అధ్యక్షులు మూర్తి, గోవింద్ రెడ్డి, నాగభూషణం, బాబు ప్రసాద్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శిరీష,యర్రమంచి మారుతి, జిల్లా కార్యదర్శి సాయి, సునీల్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు జయకృష్ణ, దత్తు, రమేష్, కార్తీక్, వినయ్, సురేష్, శ్రీనివాసులు, రవి, రాజు, చంద్రాయుడు, సుధాకర్, ప్రవీణ్, వెంకటేష్, పులమితి మారుతి, శ్రీనివాసులు, సంగారెడ్డి, హసీనా, ఉష, నాగమణి, లక్ష్మి, శంకరమ్మ, అర్జున్ నాయక్, నరేష్, గంగాధర్, హితేష్, నరసప్ప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చర్చిలలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

ప్రజా భూమి ముద్దనూరు

మండల పరిధిలోని అన్ని చర్చిలలో క్రైస్తవులు ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం జరుపుకున్నారు. ఇందులో భాగంగామండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ డ్యానియేల్ వినయ్ కుమార్,సిఎస్ఐ(ఎస్పిజి)చర్చిలో రెవరెండ్ ప్రసన్న సంతోష్ కుమార్,మన్నా, హెబ్రోన్ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగేఆర్ సిఎం చర్చి ఫాదర్ మరిరెడ్డి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వరకు సిలువ యాగం కార్యక్రమం నిర్వహించారు. అలాగే బిజెపి నాయకుడు కటికరెడ్డి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో ఎల్ఎమ్ కాంపౌండ్ లోని సిఎస్ఐ చర్చి,పులివెందుల రోడ్డులోని సిఎస్ఐ(ఎస్పిజి)చర్చిలో క్రైస్తవులకు చల్లని పానీయాలు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో సంఘ పెద్దలు,సంఘస్తులు, సిస్టర్లు,మహిళలు పాల్గొన్నారు.




# టీడీపీ కార్యాలయానికి వినతులతో పోటెత్తిన అర్జీదారులు

**అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన హోంమంత్రి అనిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాద్**

ప్రజాభుమి ప్రతినిధి,మంగళ గిరి:



తన భర్త చనిపోయాక తన అత్తమామలు, మరదలు తాము కెనడాకు వెళ్తున్నామని.. వచ్చాక ఆస్తి ఇస్తామని చెప్పి తనను ఒట్టి చేతులతో పుట్టింటికి పంపి తనకు ఆస్తిని ఇవ్వకుండా వారు మోసం చేశారని.. గుంటూరు జిల్లా చేబ్రోలుకు చెందిన ముద్రబోయిన వెంకటేశ్వరమ్మ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ లకు అర్జీ ఇచ్చి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్జీలు స్వీకరించిన నేతలు విచారించి న్యాయం జరిగేలా చూస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. అధికార్లతో ఫోన్లలో మాట్లాడి సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం కోనంగిపల్లి గ్రామానికి చెందిన పేసం మధు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ పార్టీకి చెందిన పి. రామిరెడ్డి అనే వ్యక్తి పచ్చికాపల్లంగ్రామంలో ప్రభుత్వ పోరంబోకు భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా.. పక్కనే తన తల్లిగారి పేరుమీద ఉన్న పట్టా భూమిని కూడా కబ్జా చేసేందుకు యత్నిస్తున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నెల్లూరు జిల్లా బుచ్చి రెడ్డిపాళెం గ్రామానికి చెందిన షేక్ మునీర్ బాషా గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలోని ఖాజీనగర్ కాలనీ నందు గల mpup ఉర్దు ప్రైమరీ స్కూల్ నందు 8వ తరగతి వరకు కలదని ఇందులో 9,10వ తరగతి విద్యార్థులు కూడా చదువుకునేలా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మొర్సుమిల్లి గ్రామానికి చెందిన బోజర్ల వెంకట కోటేశ్వరరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని హిందూ స్మశానవాటికను, అలాగే చిన్నచెరువును కబ్జాదారులు ఆక్రమించుకున్నారని.. వాటిని కబ్జా నుండి విడిపించాలని కోరాడు.

గుంటూరు జిల్లా తెనాలి మండలం సుల్తానాబాద్ గ్రామానికి చెందిన పావులూరి లక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పూర్వం నుండి వెళ్తున్న దారిగుండా తమ భూమిలోకి వెళ్లకుండా నూతళ్ల విష్ణువర్ధన్ రావు అడ్డుకుంటున్నాడని.. దాంతో గత నాలుగు సంవత్సరాలుగా తమ పొలం బీడుగా ఉంచుకోవాల్సి వస్తుందని.. దయ చేసి అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.

నెల్లూరుకు చెందిన సవేంద్ర బాబు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తాము మెగా(మెయిల్) కంపెనీ తరఫున సబ్ కాంట్రాక్ట్ చేశామని.. దానికి సంబంధించిన బిల్లు రూ. 19,37000 ఆరు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని దాంతో అప్పుల పాలై ఇంటి పోషణ కూడా కష్టంగా మారిందని.. దయ చేసి తనకు కంపెనీ నుండి డబ్బులు వచ్చేలా సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

విజయనగరం జిల్లా డెంకాడ మండలానికి చెందిన ఆదినారాయణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన పేరుమీద ఉన్న పొలాన్ని పైడమ్మ అనే మహిళ పేరుపైకి మార్చారని.. దాన్ని ఆమె అమ్మి అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని.. దాన్ని రద్దు చేసి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన పి. లక్ష్మీదేవమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు చెందిన భూమిని మరోకరు ఆక్రమించుకొని నాగిరెడ్డి అనే వ్యక్తికి అక్రమంగా అమ్మారని.. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గంలో కూటమి పార్టీల మధ్య లుకలుకలు....

**జనసేన పార్టీని దూరం గా ఉంచిన ఎమ్మెల్యే.....**

**అంతో ఇంతో బిజెపి పార్టీ వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణ**

**అసలు తెలుగుదేశం పార్టీలోనే నాకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు....నాకు ప్రాధాన్యత ఇవ్వట్లేదు....అంటూ**

**ప్రతి మండలంలో సీనియర్ నాయకులు ఎమ్మెల్యే పై గుర్రు మంటున్నారు...**

**ఏది ఏమైనా ప్రత్తిపాడు నియోజకవర్గంలో అసమ్మతి సెగ రాజుకుంది....**

**తన భర్తకు అండగా ఉండే వారిని బయటకు నెట్టి......**

**ఆయన చావుకి కారణమైన వారిని నేత్తిమీద పెట్టుకున్నారంటూ ఆరోపణలు....**

ప్రజా భూమి ప్రతినిధి ఉభయగోదావరి జిల్లాల ఇంచార్జ్

ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా విజయం సాధించిన వరుపుల సత్య ప్రభ రాజాపై కూటమి నాయకులు కార్యకర్తలు కారాలు మిరియాలు నూరుతున్నారు. తమకు కావలసిన వారినే ప్రక్కన పెట్టి అనవసరమైన వారికి ప్రాధాన్యత ఇచ్చి తెలుగుదేశం పార్టీ పరువును ప్రతిష్టను గంగలో కలుపు తున్నారని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పై నియోజకవర్గం అంతా ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. కూటమిలో భాగస్వామ్యం అయిన జనసేన పార్టీ నియోజకవర్గ స్థాయి నుండి మండల స్థాయి నాయకుల వరకు ఏ ఒక్కరికి ఎమ్మెల్యే ప్రాధాన్యత కల్పించడం లేదని అలాగే బిజెపి పార్టీలోని ఉన్న నాయకులను కార్యకర్తలను గాని మరిచిపోయారని ఆ పార్టీ నాయకుల్లో అసంతృప్తి నెలకొని ఉంది. ఇంకా లోపలికి అన్వేషిస్తే తెలుగుదేశం పార్టీలోని సీనియర్ నాయకులను గాని కొన్ని మండలాలకు చెందిన టీ డి పి నాయకులకు ఆమె అస్సలు పట్టించకపోవడమే కాకుండా పలకరించడం కూడా లేదని ఆమెపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర నాయకత్వం ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గం పై దృష్టి సారించకపోతే రానున్న స్థానిక ఎన్నికలలో వాటమిని చవిచూడ వలసి వస్తుందని కూటమి నాయకుల ఆరోపిస్తున్నారు. అయినవారికి ఆకుల్లోనూ కాని వారికి కంచాల్లోనూ వడ్డించడం ప్రత్తిపాడు నియోజకవర్గ రాజకీయ నాయకులకు ఎవరు చెప్పనవసరం లేదని విమర్శలు ఉండనే ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో ఏ పార్టీ అయినా అధికారం చేపడితే ఆ నాయకుడు తమ విజయానికి కారకులైన వారిని బలి పశువులను చేయడం ఈ నియోజకవర్గంలో ఆనవాయితీగా వస్తూనే ఉందని పలువురు ఆక్షేపిస్తున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ అయిన వరుపుల తమ్మయ్య బాబును పార్టీ నుండి సస్పెండ్ చేయడానికి కూడా ఒక విధంగా ఎమ్మెల్యే సత్య ప్రభ కారణమని కూడా ఆరోపణలు నియోజకవర్గ అంతా ఉన్నాయి. తెలుగుదేశం లో కూడా ఈ అసంతృప్తి సెగలు చాప కింద నీళ్ల నియోజవర్గం అంత వ్యాపించి ఉన్నాయి. ఎన్నికలలో కష్టపడి పనిచేసిన వారికి కడ కాళ్లు కూర్చుని ఉన్నవారికి గుండెకాయ అన్న చందన ఎమ్మెల్యే సత్య ప్రభ వ్యవహరిస్తున్నారని కొంతమంది ముఖం మీద చెప్పలేక కొంతమంది దివంగత నేత వరుపుల రాజా మీద ఉన్న అభిమానంతో మరి కొంతమంది ఆమె యే తెలుసుకుంటది కదా అనే సందేహాలతో కాలం వెళ్ళబుచ్చుతున్నారు. గత రెండు నెలల నుండి ఆమె నియోజకవర్గంలో పర్యటించలేదు. అయితే అందుకు కారణం ఆమె అనారోగ్య సమస్య ఆమెకు ఇటీవల శాస్త్ర చికిత్స కూడా జరిగినట్లుగా ఆమె పార్టీ నేతలు తెలిపారు. ప్రత్తిపాడు శంఖవరం రౌతులపూడి ఏలేశ్వరం మండలాలలో ఇదే పరిస్థితి ఉంది. ఆమెగా నియోజకవర్గంలో ఉన్న పరిస్థితిని తెలుసుకుంటే చాప కింద నీరులా వ్యాపిస్తున్న వదంతులపై దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉంది. పార్టీ అధిష్టానం ఏనాడైనా నియోజకవర్గం స్థాయిలో నియోజకవర్గ ప్రజలు నాయకులు కార్యకర్తలు, అభిప్రాయాలను సేకరిస్తే తప్పక ఆమె చిక్కు సమస్యల్లో పడే అవకాశం ఉంది. ఆమె చుట్టూ ఉన్న దేవదూతలతో పాటు రాజమండ్రిలో మకాం వేసి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కుర్చీ కింద చేయి పెట్టే పరిస్థితిపై అధినాయకత్వం దుష్టహరిస్తే దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాల్సిన అవసరం ప్రతిపాడు ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ ఎదుర్కొనవాల్సి ఉంటుంది. నియోజకవర్గ అభివృద్ధి కన్నా వనరుల శాఖలపై ఆమె దృష్టి సారించారని విమర్శలు ఉన్నాయి. నిజానికి ఈ విషయంలో ఆమెకే సంబంధం లేకపోయినా వారి బంధు వర్గంతో పాటు సహచర వర్గాలు చేస్తున్న వ్యవహారాల పై ఆమె దృష్టికి రాకపోయి ఉండవచ్చు. కూటమి నాయకులు ఏ మండలానికి ఆ మండలం ఎమ్మెల్యే పేరు చెప్పుకొని బ్రతికేస్తున్న విషయం ప్రజలు బాహాటంగానే చెప్పుకుంటున్నారు. ప్రతి మండలంలో కూటమి నాయకుల హవా అంచలంచలుగా ఉంటే తలకాయ కదా మాదిరిగా విస్తరిస్తున్నాయి. చిన్న దానికి పెద్ద దానికి కూడా ఎమ్మెల్యే పేరుని కార్యకర్త మొదలుకొని చిన్న పెద్ద నాయకులు సైతం ఆర్థిక వనరులపై దృష్టి సారించి జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు బాహాటంగానే ప్రజలు చెప్పుకుంటున్నారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దారిని వీరు రహదారిగా మార్చుకొని రాజ్యమేలుతున్నట్లుగా ఈ నియోజకవర్గంలో లుకలుకలు గా ఉన్నాయి. ఇది ఎలా ఉండగా తన భర్త వరుపుల రాజా గుండెపోటుకు కారణంగా భావించే సంఘటనలు గుర్తు తెలియని పరిస్థితిలో ఎమ్మెల్యే సత్య ప్రభ వ్యవహరిస్తున్నారని ఆమె విజయానికి కారణమైన వారిని ప్రక్కకు నెట్టారని ఎవరు ఆపదలో ఆమెని ఆదుకున్నారో తెలుసుకోలేకపోతున్నారని ఆమె విజయానికి కృషి చేసిన నాయకులు వాపోతున్నారు. ఏదేమైనా వరుపుల సత్యప్రభ చాలా తెలివైన వారిని ఏ విధంగా నాయకులను కార్యకర్తలను ప్రజలను వాడుకోవాలో ఆమెకు ఎంతో సన్నిహితంగా ఉన్నవారే ఆమె అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా ఆమె మేల్కొని ఎవరేమిటో తెలుసుకొని ఆ విధంగా ఆమె ముందుకు లేకపోతే తెలుగుదేశం పార్టీ ఈ నియోజకవర్గంలో మళ్లీ బ్రతికే పరిస్థితి లేదని పరిశీలకులు తమ అభిప్రాయాన్ని వెల్లడించుతున్నారు.

# మతోన్మాద వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి

**-ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




మతోన్మాదం పై వ్యతిరేక పోరాటమే జార్జి రెడ్డికి నిజమైన నివాళి అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి పేర్కొన్నారు. శుక్రవారంహిందూపురం పట్టణంలోని సువర్ణ భారతి కళాశాలలో కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పీ.డీ.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిర్మాత ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సాధారణ విద్యార్థిగా వచ్చి, అక్కడ జరుగుతున్న దౌర్జన్యాలకు ఎదురునిలిచి విద్యార్థులందరికీ అండగా నిలిచిన జార్జిరెడ్డి నేటి విద్యార్థిలోకానికి దిక్సూచిగా పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గళం ఎత్తి, వారితో మమేకమై ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యారంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై, విద్యార్థులపై చేస్తున్న మూకదాడులపై తిరుగుబాటు చేసిన విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అని, జార్జిరెడ్డి ఏ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడారో వారే నేడు పాలకులుగా మారి దేశంలో అరాచక పాలన చేస్తూ, దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలోని విద్యారంగాన్ని విధ్వంసం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానం 2020 ని తీసుకొచ్చారని, దేశంలో మోడీషా సాగిస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ కోసం ఉద్యమించాలని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు హామీలు ఇచ్చి నేడు హామీల అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. యువగళం పాదయాత్రలో పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని చెప్పి నేడు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రూ.3600 కోట్ల ఫీజులు బకాయిలను విడుదల చేయాలని, తల్లికి వందనం పథకం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేంద్ర, రాజ, మహేష్, హర్షకుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రావులపాలెం



క్రైస్తవ సోదరుల పవిత్రమైన గుడ్ ఫ్రైడే శుక్రవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి రావులపాలెం బేతెస్థా ప్రార్థన మందిరంలోని కార్యక్రమంలో పాల్గొన్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు చేసిన గొప్ప త్యాగాన్ని స్మరించుకున్నారు. త్యాగం, క్షమ, ప్రేమ అనే విలువలను మన జీవితం లో అమలుపరచుకుందాం ,సమాజ సేవలో కృషి చేస్తూప్రతీ ఒక్కరికి శాంతి మరియు నమ్మకాన్ని పంచే మార్గంలో ముందుకు సాగుదాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి నాగిరెడ్డి కర్రి గోవింద కృష్ణారెడ్డి సత్తిరెడ్డి రామారెడ్డి కొవ్వూరి సుధాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# దర్భగూడెం విచారణలో ఆర్ సి ఎం చర్చ్ ఆధ్వర్యంలో పశ్చాత్తాప పరిశుద్ధ సిలువ మార్గము

ప్రజాభూమి, జీలుగుమిల్లి



మానవులు చేసిన పాపముల కొరకై ఏసుప్రభువు కొరడాలతో దెబ్బలు తిని ఎన్నో బాధలు అనుభవిస్తూ సిలువ మ్రానిపై సిలువ వేయడం జరిగింది. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో శుక్రవారం ఆర్ సి ఎం చర్చ్ గురువులు అంతయ్య సహాయ గురువులు హృదయ రాజ్ సంఘ పెద్దల ఆధ్వర్యంలో మానవులు చేసిన పాపముల కొరకే పాప విముక్తి కావాలని విచారణ పురవీధులలో సిలువను మోసుకొని పశ్చాత్తాప ప్రార్థనలు చేస్తూ జపమాలను జపిస్తూ సిలువ మార్గాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విచారణ గురువులు ఫాదర్ అంతయ్య మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే అంటే సరైన అర్థం తెలియక చాలామంది పండగలా భావిస్తారని ఇందుకు కారణం ఆ పదంలో 'గుడ్' అంటే శుభం అని ఉండటమే. వాస్తవానికి గుడ్ ఫ్రైడ్ అంటే క్రైస్తవుల ప్రకారం మానవాళి చేసిన పాపాల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టాడని ఏసుప్రభువు ను సిలువపై వ్రేలాడదీశారని ఈ రోజును పవిత్ర శుక్రవారం, లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలుస్తారని యేసు ప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలుస్తారని క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకుంటూ ప్రార్థనలు చేస్తారని తెలిపారు. క్రైస్తఈ పరిశుద్ధ సిలువ మార్గంలో విచారణలో ఉన్న క్రైస్తవ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిలువ మార్గంలో పాల్గొన్న విశ్వాసులకు విచారణ గురువులు సంఘ పెద్దలు భోజన సదుపాయాలు ఏర్పాటు చేయగా యూత్ సభ్యులు మజ్జిగ మంచినీళ్లు ఏర్పాటు చేశారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా సిలువ మార్గం

ప్రజాభూమి, బుట్టాయగూడెం:



స్థానిక ఆర్ సి ఎం చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా సిలువ మార్గం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో క్రైస్తవులు సిలువకు ఆరాధన చేశారు. రెవరెండ్ శ్రీపురం జోసెఫ్ మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు ఉదయం నుండి ప్రార్థనలతో, ఉపవా సాలతో, సంతాపదినంగా పాటిస్తారని చెప్పారు. క్రీస్తు మరణాన్ని పాపాలకు ఆయన చేసిన త్యాగంగా క్రైస్తవులు భావిస్తారని వివరించారు. సిలువ మార్గం అనంతరం ఆర్ సి ఎం చర్చిలో ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులందించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూతగా ఇప్పటివరకు పోలవరం నియోజవర్గంలోని ఏడు మండలాలలో ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్100 చెక్కులు అందించినట్లు పోలవరం ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. ఆయా చెక్కులను జనసేన పార్టీ అధ్యక్షులు, వీర మహిళల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అంద జేసినట్లు చెప్పారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వానికి ,సీఎం నారాచంద్రబాబు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, నాదెండ్ల మనోహర్ కి, లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.

# వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



కామయ్యపాలెం గ్రామంలో గ్రామ ఉప సర్పంచ్ దొడ్డాకుల సత్యనారాయణ కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ని చూసి గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు అందరూ ఆప్యాయతంగా పలకరించారు. బాలరాజు కూడా అందరితో సంతోషంగా మాట్లాడుతూతమలో ఒక కుటుంబ సభ్యునిగా కలిసి పోయారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉన్నామన్నదే ముఖ్యం అనడానికి బాలరాజు నిదర్శనం ఒక సాధారణ వ్యక్తిగా అందరితో కలిసి విందు కార్యక్రమంలో పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించారు. బాలరాజు గ్రామ ప్రజల పట్ల చూపించిన ప్రేమ అనురాగాలకు అందరూ హర్షం వ్యక్తం చేస్తారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్ , గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఉప్పల రాంపండు , గ్రామ సర్పంచ్ బోడిక భోగేశ్వరావు , యూత్ నాయకులు సిరిబత్తుల భాస్కర్, గ్రామ వార్డ్ మీంబెర్స్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాపులకోసం తన ప్రాణాన్ని ఫణంగా పెట్టిన కరుణామయుడు జీసస్

## విఆర్ పురంలో ఘనంగా గుడ్ ఫ్రైడే ఉపవాస దీక్షలతో చర్చిలలో ప్రాద్దనలు

ప్రజాభూమి, విఆర్ పురం



పొరుగువారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలంటూ, తాను భూమిపై జీవించిన రోజుల్లో ఏసు ప్రభువు బోధనలు చేశారని, సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు ఫణంగా పెట్టిన కరుణామయుడు జీసస్ అని, విఆర్ పురం బీసీ కాలనీ వద్ద గల ట్రూత్ ఇవాంజిలికల్ చర్చి పాస్టర్ కె కృపారావు అన్నారు. క్రైస్తవ సోదరులు జరుపుకొనే ముఖ్యమైన పండుగలలో ఒకటి గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం). ఈ గుడ్ ఫ్రైడే పండుగను మండలంలోని క్రైస్తవ భక్తులు శుక్రవారం గ్రామ గ్రామాన వాడవాడల ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ భక్తులు వేకువ జామునే నిద్రలేచి పవిత్ర స్నానాలు చేసి, ఉపవాసం చేస్తూ, వారి సమీపంలోని చర్చిల్లో ప్రార్థనలు, ఏసు ప్రభువు భక్తి పాటలు పాడుతూ రోజంతా గడిపారు. గుడ్ ఫ్రైడే శుభశుక్రవారం అంటే మానవాళి చేసిన పాపాల కోసం, తన ప్రాణాలను జీసస్ సిలువపై పణంగా పెట్టారని చెబుతారు. జీసస్‌ను సిలువపై వ్రేలాడదీసిన రోజును పవిత్ర శుక్రవారం, లేదా గుడ్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు. యేసు ప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలుస్తారు. ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకుంటూ ప్రార్థనలో గడపటం అనాదిగా వస్తున్న క్రైస్తవుల ఆచారం.

# కామ్రేడ్ కారం రాజులు మరణం పార్టీకి తీరని లోటు

ప్రజాభూమి,వి.ఆర్.పురం.



సీనియర్ కామ్రేడ్ కారం రాజులు మరణం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు అన్నారు. శుక్రవారం గుర్రంపేట గ్రామంలో అనారోగ్య కారణాలతో మరణించిన కారం రాజులు మృతదేహాన్ని సందర్శించి ఆయన మృతదేహం పై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. ఆయనకు ఊహ తెలిసినప్పటి నుండి సిపిఎం పార్టీని నమ్ముకొని పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతను కలిగిన వ్యక్తిగా కొనసాగారని ఆయన మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు .అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కారం లక్ష్మి, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల కమిటీ సభ్యులు పొడియం శ్రీరామ్ మూర్తి, కారం సుందరయ్య గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన ఏజెన్సీ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## వేరుశనకు మద్దతు ధర 9200 కల్పించాలి మాజీ శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో అకాల వర్షం విదురు గాలులతో పంటలు కోల్పోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మద్దతు ఇవ్వాలని పోలవరం మాజీ ఎమ్మెల్యే బాలరాజు డిమాండ్ చేశారు. జీలుగుమిల్లి మండలంలోని పి అంకంపాలెం, కామయ్యపాలెం గ్రామాల్లో అకాల వర్షానికి నష్టపోయిన పొగాకు వేరుశనగ మొక్కజొన్న రైతుల పొలాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటను పరిశీలించి నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని మాజీ ముఖ్యమంత్రి వారిలో జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి రైతుల పక్షాన నిలబడి రైతులను ఆదుకునే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తామని మాజీ ఎంఎల్ఏ తెల్లం బాలరాజు అన్నారు. పార్టీ మండల అధ్యక్షులు చందా ప్రసాద్ ఆధ్వర్యంలో ఈరోజు ఆయన నష్టపోయిన రైతులను పరామర్శించారు.గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతుల కొరకు ప్రత్యేకంగా గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి సకాలంలో రైతులు వేసిన పంటలకు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా పలు సూచనలు సలహాలు ఇచ్చే విధంగా వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దునటువంటి విధానాలు అలాగే ప్రకృతి విపత్తుల వల్ల ఏదైనా నష్టం జరిగితే రైతు స్థిరీకరణ నిధి నుంచి ఆ రైతులను ఆదుకున్నటువంటి గత ప్రభుత్వం అన్నారు. రైతు పక్షపాత విధానాలకి తిలోదకాలిచ్చి ఈ రోజు ప్రభుత్వం కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా సరైన సమయంలో నష్టపరిహారం అందించకుండా రైతులను ఏడిపిస్తుంది అని కూటమి ప్రభుత్వంపై ప్రభుత్వం యొక్క రైతు వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వేరుశనగ ధర 9200 రూపాయలు ఉండేది ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో 6500 ఉన్నాయి ఈ విధంగా రైతు నటి విరుస్తుంది. ఈ కూటమి ప్రభుత్వం అని తూర్పార పట్టారు. రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం జైకరం కాదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. రేపు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాగానే రైతులకు గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని ఈ సందర్భంగా ఆయన స్థానిక రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు ఆకుల రవి, ఉప్పల రాంపండు,ములకాల బాబు, తట్టుకొల్ల అంజి,పాల గాని చిన్న ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గస్తులైన సిపిఎం నాయకుల కుటుంబాలను పరామర్శించిన సింగు

ప్రజాభూమి,వి.ఆర్.పురం.



భారత కమ్యూనిస్టు పార్టీ, ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, కూనవరం ప్రముఖ రైతు కామ్రేడ్ యాలం సీతారామయ్య, సిపిఐ మండల కార్యదర్శి కర్నాటి రాంబాబు, శు



క్రవారం మండలంలోని రేఖపల్లి గ్రామంలో కామ్రేడ్ స ్ వ ర ీ గ య ్ ం పూనంసత్యనారాయణ , చిన్న మట్టపల్లి గ్రామం లో నీ కామ్రేడ్ మాజీ ఎంపీపీ స్వర్గీయ కారం శిరమయ్య, సున్నం వారి గూడెం గ్రామంలోని కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సున్నం రాజయ్య, కుటుంబాల సభ్యులను కలిసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సున్నం రాజులు, మేకల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్ళు ప్రభుత్వ ఆసుపత్రి వెంటిలేటర్ పైనే ఉంది- పది నెలల్లో ప్రక్షాళన చేశాం

- రోజుకు 1500 మంది ఓపీ పేషెంట్లు వస్తున్నారు
- ప్రజలకు నమ్మకం పెరిగింది
- పారాచ్యూట్ లీడర్, రీల్స్ స్టార్ భరత్ కు ప్రచారం పీక్ - మేటర్ వీక్ - భరత్ కోరుకునే కళలు వేరు
- మాజీ ఎంపీ భరత్ ను చెడుగుడు ఆడుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



ప్రజాభూమి, రాజమహేంద్రవరం :

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వెంటిలేటర్ మీద ఉన్న రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లో ప్రక్షాళన చేసి ఒక దారికి తెచ్చామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. ఈ పది నెలల్లో ఎమ్మెల్యేగా తాను 20 సార్లు ఆసుపత్రిని సందర్శించి పరిస్థితి మెరుగు పరచడానికి కృషి చేశానని దాంతో 20 శాతం మార్పు కనిపిస్తోందని ఆయన అన్నారు. గత ఐదేళ్ళు ఎంపీగా ఉన్న పారాచ్యూట్ లీడర్, రీల్స్ స్టార్ భరత్ ఆసుపత్రిని సందర్శించకుండా గాడిదలు కాశాడా అని మండిపడ్డారు. శుక్రవారం కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే అసెంబ్లీ సాక్షిగా మాట్లాడి ఒక నోడల్ అధికారిని నియమించేలా చేశామని చెప్పారు. ఆ అధికారి ఎప్పటికప్పుడు రోగులు, వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు కోసం చర్యలు చేపడుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. తాను కూటమి నాయకులు 15 రోజులకు ఒకసారి ఆసుపత్రిలోని ఏదో ఒక విభాగం సందర్శించి ఎక్కడ లోటుపాట్లు ఉన్నా సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్న చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మార్చురీ వద్ద మృతుల బంధువులను కొందరు సిబ్బంది డబ్బు కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిసి వారిని గుర్తించి ఉద్యోగం నుంచి తొలగించేలా చేయగలిగామని ఆయన గుర్తు చేశారు. మరి ఇంతకాలం రీల్స్ స్టార్ భరత్ మార్చురీ వద్ద జరుగుతున్న అవినీతి గురించి ఎందుకు మాట్లాడలేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నిలదీశారు. పారాచ్యూట్ లీడర్, రీల్స్ స్టార్ భరత్ కు ప్రచారం పీక్... మేటర్ వీక్ అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఎద్దేవా చేశారు. ఈ పారాచ్యూట్ లీడర్ భరత్ కు ప్రెస్ మీట్ పెట్టి తనను తిట్టడం తప్ప వేరేపని లేదని ఆక్షేపించారు. సమస్యలు ఉంటే నిర్మాణాత్మకంగా ఎత్తి చూపాలని కాని ప్రచారం పిచ్చితో నోటికొచ్చినట్లు అవాస్తవాలు మాట్లాడడం తగదని ఆయన హితవు పలికారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీపీ, సిపిఎం బృందం



ప్రజాభూమి,వి.ఆర్.పురం.

మండల పరిధిలోని గుల్లేటి వాడ గ్రామంలో జరుగుతున్నటువంటి జాతీయ ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం స్థానిక ఎంపీపీ కారం లక్ష్మి, సిపిఎం బృందం పరిశీలించారు. పరిశీలనకు వెళ్లినటువంటి ఎంపీపీ మరియు సిపిఎం పార్టీ నాయకత్వానికి ఉపాధి కార్మికులు సమస్యలను ఏకరు పెట్టారు. ఎండలు తీవ్రంగా ఉండడం వలన మట్టి పని సరిగ్గా జరగడం లేదని, సరైన కూలీ పడడం లేదని తెలిపారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం మా గుల్లేటివాడ గ్రామంలోని గిరిజనులకు పోడు భూముల పట్టాలు గతంలో ఇచ్చారని వాటిలో నేడు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చెరువు నిర్మాణాల పనులు చేపడుతుంటే సంబంధిత ఫారెస్ట్ అధికారులు అడ్డుపడుతున్నారని దానివలన మాకు పని దొరకకపోగా ఇబ్బందులు పడే అవకాశం ఉందని తెలిపారు. వెంటనే స్పందించిన ఎంపీపీ సంబంధిత చింతూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గారిని సంప్రదించగా విషయం తెలుసుకున్న సదరు అధికారి వారి కింద స్థాయి సిబ్బందిని వెంటబెట్టుకుని గుల్లేటి వాడ గ్రామానికి విచ్చేసి గ్రామస్తులతో సమావేశమై వారికున్న సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇచ్చారు. పోడు భూముల హక్కు పత్రాలు వాస్తవమే అయినవి అయితే అందులో జరిగే ఉపాధి పనిని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఎవరు కూడా అడ్డుకోరని ఫారెస్ట్ రేంజర్ తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల నాయకులు కారం సుందరయ్య, పోడియం శ్రీరామ్మూర్తి కమ్మచిచ్చు,సత్యనారాయణ, పిసా కమిటీ కార్యదర్శి గుట్టప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని తీవ్రంగా ఖండిసున్నాం. (సిపిఎం).

ప్రజాభూమి,వి.ఆర్.పురం.



వక్ఫ్ చట్ట సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ వి ఆర్ పురం మండల కమిటీ తీవ్రంగా ఖండించిందనీ, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పులి.సంతోష్ కుమార్ అన్నారు. ఈ మోడీ ప్రభుత్వ విధానాలు రాజ్యాంగంపై మైనారిటీ హక్కులపై దాడి చేస్తున్నాయని, దేశ లౌకిక కూర్పుని దెబ్బతీస్తూ మతపరంగా చీలికలను పెంచుతున్నాయని, ఈ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విఆర్ పురం మండల కేంద్రంలోని మసీదు వద్ద ముస్లిం సోదరులను కలిసి ఒక దినపత్రిలో ప్రచురించిన వక్ఫ్ చట్ట ప్రత్యేక సంచికను ముస్లిం సోదరులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామ్ మూర్తి, శీరపు తాతబాబు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహ భావాలను పెంపొందిస్తాయి

ప్రజాభూమి, వి.ఆర్ పురం.



ఆటలు ఆరోగ్యంతో పాటు అందరిలోనూ స్నేహ భావాన్ని ఐక్యతను పెంపొందిస్తాయని, దురల వాట్లను దూరం చేస్తాయని శక్తి సామర్థ్యాలను కలిగిస్తాయని, మానసిక స్థైర్యం ధైర్యం పెంపొందిస్తాయని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు జంగాల మల్లికార్జునరావు అన్నారు. ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం వి ఆర్ పురం మండలం కళాశాల మైదానంలో ప్రారంభించిన సందర్భంగా యువతను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, మద్యపానం, ధూమపానం వంటి ప్రమాదకరమైన వాటికి బానిస కాకుండా దేశానికి వెన్నెముకగా యువత శక్తివంతంగా కావాలని అన్నారు. అనంతరం టాస్ వేసి చింతూరు మండలం ఎర్రంపేట వి.ఆర్.పురం మండలం జీడిపప్పు పంచాయతీ పరిధిలోని మొలకపల్లి గ్రామానికి చెందిన రెండు జట్లు తలబడుతున్నాయి. టాస్ గెలిచిన ఎర్రంపేట బ్యాటింగ్ ఎంచుకున్నది. ఈ లీ క్రికెట్ టోర్నమెంట్ కు మొదటి మనీ ప్రైస్ జంగాల మల్లికార్జునరావు 30 వేల రూపాయలు, ద్వితీయ ప్రైజ్ మనీ ఎండి జమాల్ ఖాన్ 20వేల రూపాయలను మరియు బెస్ట్ విన్నర్స్ రన్నర్స్ కు 30000 రూపాయల విలువైన మెమొంటోళ్లను క్రీడా నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, తెలుగు యువత నాయకులు బోర్ర నరసింహారావు, శంకర్రావు, టోర్నమెంట్ కమిటీ సభ్యులు వేముల అజయ్, శ్రావణ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

# పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ పాఠశాలలో అగ్నిమాపక వారోత్సవాలు






ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ఉన్నత పాఠశాల పిఠాపురం లో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమం లో పిఠాపురం అగ్నిమాపక సిబ్బంది మరియు ఫైర్ ఆఫీసర్ శ్రీ డి. రామకృష్ణ రాజు పాల్గొన్నారు. వీరు అగ్నిమాపక దళం ఉపయోగించే పరికరాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. విద్యార్థులచే కొన్ని కార్యక్రమాలను నిర్వహింపచేశారు. ఫైర్ ఆక్సిడెంట్, విపత్తులలో ఏ విధంగా రక్షించాలో విద్యార్థులచేత చేయించి చూపారు. ఎల్పిజిసిలిండర్ లీక్ అయినప్పుడు ఏ విధంగా కంట్రోల్ చేయాలో వివరించారు. ఇద్దరు విద్యార్థినులచేత ఈ ప్రయోగాన్ని వాస్తవంగా చేయించి వారికి ఉన్న భయం పోగొట్టారు. ఈ కార్యక్రమం నిర్వహించిన అగ్నిమాపక దళసిబ్బందికి పాఠశాల ప్రధానోపాధ్యా యులు వి ఏ వి రామకృష్ణ పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోటనందూరు పోలీస్ స్టేషన్ లో సైబర్ నేరాలపై అవగాహన
## కోటనందూరు ప్రజలకు ఎస్సై హెచ్చరిక



ప్రజా భూమి కోటనందూరు

కాకినాడ జిల్లా ఎస్పీ భిందు మాధవ్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డిఎస్పీ హరి రాజు మరియు తుని రూరల్ సర్కిల్ సీఐ జి. చెన్నకేశవరావు మార్గదర్శకత్వంలో, కోటనందూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కోటనందూరు టీ. రామకృష్ణ ప్రసంగిస్తూ, ఆధునిక టెక్నాలజీ వృద్ధి చెందుతున్న తరుణంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, అవి ముఖ్యంగా ఆర్థిక మోసాలు, సోషల్ మీడియా ద్వారా మోసపూరిత ప్రలోభాలు, వ్యక్తిగత సమాచారం దొంగతనాలు, ఫేక్ లింకులు ద్వారా డేటా హ్యాకింగ్ వంటివిగా ఉంటున్నాయని తెలియజేశారు. ప్రజలు తమ వ్యక్తిగత డేటా, బ్యాంకు సమాచారం లను ఎవరికీ చెప్పకూడదని, ఏవైనా అనుమానాస్పద లింకులు వచ్చినపుడు వాటిని తక్షణమే తొలగించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పోలీసుల ప్రశంసలు అందుకున్నారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను ముందుకొచ్చే రోజుల్లో ఇంకా విస్తృతంగా నిర్వహించనున్నట్టు ఎస్ఐ గారు తెలియజేశారు.

# ఎర్రవరంలోని ఏలేరు కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం
## ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వర రావు వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామం వద్ద పారుతున్న ఏలేరు కాలువలో గుర్తుతెలియని సుమారు 50 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళ శవం బయటికి కనిపించినట్లు ఆ పంచాయతీ వీఆర్వో ఎం అప్పారావు స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఆ మహిళది ఊరు పేరు వివరాలు తెలియకుండా ఉండటమే కాకుండా ఆ శవం గుర్తుపట్టలేనంత విధంగా ఉందని తెలిపారు. ఆ శవం బాగా పాడైపోయి ఉందన్నారు . ఎర్రవరం గ్రామ పరిధిలో ఏలేరు కాలువలో బోర్లా పడి ఉండగా గ్రామ వి ఆర్ ఓ . ఎం.అప్పారావు రిపోర్ట్ ఇవ్వగా ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వరరావు కేసు నమోదు చేసి నేర స్థలమునకు చేరుకుని. గుర్తింపు కొరకు మృతదేహాన్ని ప్రత్తిపాడు గవర్నమెంట్ హాస్పిటల్ లో భద్రపరచారు. మృతురాలు శరీరంపై. లేత ఆకుపచ్చ రంగు జాకెట్టు. ముదురు ఆకుపచ్చ రంగు చీర ఒంటిపై ఉన్నదని ఎస్ ఐ రామలింగేశ్వరరావు తెలిపారు

# లింగంపర్తి లోని రైతు భరోసా కేంద్రం ఆర్ బి కే ప్రకృతి వ్యవసాయ విభాగం సంయుక్తంగా రైతులకు అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రైతు భరోసా కేంద్రం ఆర్ బి కే మరియు ప్రకృతి వ్యవసాయ విభాగం సంయుక్తంగా నిర్వహించిన రైతుల అవగాహన సదస్సు కార్యక్రమం లో పాల్గొన్న మాజీ




జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు . లింగంపర్తిమాజీ సొసైటీ ప్రెసిడెంట్ చిక్కాల లక్ష్మణరావు. తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్ నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ పెంటకోట కృష్ణ . చిక్కాల బాబు రైతు భరోసా కేంద్రం చైర్మన్ వడ్డీ నాగదుర్గ. మరియు ఆర్ బి కే కేంద్ర సిబ్బంది. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# మిరపకాయలు వీధిలో చలివేంద్రాన్ని ప్రారంభించిన వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం 10వ వార్డు కౌన్సిలర్ అల్లవరపు నగేష్ ఆధ్వర్యంలో మిరపకాయల వీధిలో తెలుగు దేశం పార్టీ నాయకులు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుచేశారు. ముఖ్య అతిథి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ శాసన సభ్యులు SVSN వర్మ అచేతులు మీదగా మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నాయి కాబట్టి బాటసారులు దాహార్తిని తీర్చటానికి 10వ వార్డు తెలుగు దేశం పార్టీ నాయకులు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్కరు వీళ్లను స్ఫూర్తిగా తీసుకొని ఇలాంటి చలివెంద్రాలు ఏర్పాటు చెయ్యాలి అని అన్నారు. కార్యక్రమం అనంతరం నిరుపేదలకు బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ అల్లవరంపు నగేష్, తెలుగు దేశం పార్టీ వార్డు అధ్యక్షులు సందిన నందీశ్వరావు, తెలుగు దేశం పార్టీ నాయకులు మూర్తి, కర్రి లోవ, పప్పు రాజబాబు,అద్దంకి వెంకట రమణ, కౌన్సిలర్ రాయుడు శ్రీను బాబు, సోము



సత్యనారాయణ, నామా దొరబాబు,నాయకులు పిల్లి చిన్నా, మొల్లి మరిడిరాజు, సురవరపు సుబ్బారావు, ఇమిడిశెట్టి సోనాబాబు వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు

# గోకవరం గంగాలమ్మ జాతరకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ

ప్రజా భూమి జగ్గంపేట



గోకవరం మండలం గోకవరం గ్రామ దేవత శ్రీ గంగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు ఏప్రిల్ 20 వ తేది నుండి 23వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయి ఈ జాతర మహోత్సవాలకి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి ఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించిన శ్రీ గంగాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు నాగులకొండ శివరాం, ఏనుగు శ్రీనివాసరావు, చిటికెల పాండు సంగుల చక్కెర రావు, ఎలుగుబంటి చంటిబాబు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోకవరం శ్రీ గంగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని మొదటి రోజు జాతర, రెండో రోజు గరగల నృత్యం, మూడో రోజు ఆఖరి రోజు ఉదయం నుండి కోలాటం నిర్వహిస్తామని అనంతరం ఉదయం 11 గంటల నుండి ఎమ్మెల్యే గారి ఆశీస్సులతో ప్రజల సహకారంతో గొప్ప మహా అన్నదానం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి జ్యోతుల నెహ్రూని, జ్యోతుల నవీన్ ని ఆహ్వానించేందుకు విచ్చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, సూరంపాలెం ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఉంగరాల రాము, గోకవరం మండలం టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, సీనియా టిడిపి నాయకులు జంపన సీతారామచంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లు సవరణను వ్యతిరేకిస్తూ ముస్లిం సోదరులు నిరసన ర్యాలీ

ప్రజా భూమి జగ్గంపేట




జగ్గంపేట ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో జగ్గంపేట కాకినాడ రోడ్డులోగల సున్ని జామియా మసీదు నుండి మెయిన్ రోడ్ వరకూ ముస్లింలు నిరసన ర్యాలీ చేసి ధర్నా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా. మాజీ. వక్ఫ్ బోర్డు అధ్యక్షులు.. గఫూర్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు బిల్లు సవరణ సరికాదన్నారు. ముస్లింల హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్న వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లిం ప్రజల హక్కులను కాలరాసే విధంగా, విలువైన వక్ఫ్ ఆస్తులను కాజేయాలనే దురుద్దేశంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ సవరణ బిల్లును తీసుకువచ్చిందని వారు ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకపోవడం ఇదే మొదటిసారి అని అన్నారు. మొండిగా ఈ బిల్లును బిజెపి ప్రభుత్వం తీసుకురావడం అప్రజాస్వామిక మన్నారు. దీన్ని ఎట్టి పరిస్థితిల్లో కూడా అంగీకరించబోమని హెచ్చరించారు. దేశంలో ముస్లింలు కూడా భాగస్వాములేనని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తక్షణమే విరమించుకోవాలని వారు డిమాండ్ ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ షేక్ ఆరిఫ్. వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ భాషా. సెక్రటరీ షేక్ రహమాన్. యమ్డి ఇబ్రహీం. షేక్ మొహిద్దీన్. ఎస్ కె వలీ. యమ్ డి ఖాజా. యమ్ డి జానీ. షేక్ అలీషా. షేక్ మీరాషా. తదితరులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# సెక్యులరిజాన్ని గౌరవించే ప్రభుత్వం మాది దైవజనులకు గౌరవభృతి విడుదల

## తిరుమల పవిత్రతను దెబ్బతీసి హిందూ ధర్మాన్ని భ్రష్టు పట్టించాలని కుట్రలు చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డి

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తూ సెక్యులరిజాన్ని ప్రోత్సహిస్తుందని దానికి నిదర్శనం కుటమి ప్రభుత్వం పాస్టర్ సోదరులందరినీ గౌరవిస్తూ నెలకి 5000 రూపాయలు గౌరవ వేతనం ఈరోజు విడుదల చేయడం జరిగిందని నిర్ణయం తీసుకున్న మూడు నెలల్లోనే ఈ కార్యక్రమాన్ని అమలులో పెట్టడం కుటమి ప్రభుత్వ విజయవని అన్నారు. ముఖ్యంగా మాజీ టీటీడీ చైర్మన్ వైసీపీ నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల గోశాలపై చేస్తున్న అసత్య ప్రసారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసి హిందూ ధర్మాన్ని భ్రష్టు పట్టించడానికి అసత్య ఆరోపణ చేస్తున్నారని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కు మూడు గోశాలలు ఉన్నాయని ఒకటి తిరుమలలోనూ, రెండోది పలమనేరులోను మూడవదితమ్మయ్యపాలెం లోను ఉన్నాయని 1956 లో టిటిడి గోశాల ఏర్పాటు చేసిన దగ్గర నుండి నెలకు 12 గోవులు ఈ మూడు గోశాలలో చనిపోతున్నాయని నెలకు 15 గోవులు గోశాలలో పుట్టటం, దానం ఇవ్వడం ద్వారా వస్తున్నాయని గోశాల ఏర్పాటు చేసిన దగ్గర నుండి ఇదే సారు జరుగుతుందని ఆయన తెలియజేశారు. వచ్చే బోర్డు మీటింగ్ అసత్య ఆరోపణలు చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, జాస్తి వసంత్, బోదిరెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, గండే కాశీ విశ్వనాథ్, సాంబతుల చంద్రశేఖర్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం మండలంలో పలు చర్చిలలో ఘనంగా ప్రపంచవ్యాప్త పండగ అయిన గుడ్ ఫ్రైడే

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.



జీసస్ మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే దినోత్సవాన్ని ఏలేశ్వరం మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రార్థన మందిరాలలో ఫాదర్స్ మాట్లాడుతూ యేసు క్రీస్తు మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం ఏసుప్రభు యొక్క జీవితం మానవాళికి ఇచ్చిన మహోన్నతమైన సందేశం గా వెల్లడించారు. ఏసుప్రభువు మానవుల పాప పరిహారార్థం సిలువపై మరణిస్తూ ఏడు మాటలను పలికారున్నారు. మొదటి మాటగా తండ్రి వీరు ఏమి చేయుచున్నారు వీరిని క్షమించు రెండో మాటగా నేడు నీవు నాతో కూడా పరదేశివై ఉందువు మూడో మాటగా అమ్మ ఇదిగో నీ కుమారుడు యోహానుని చూసి అదిగో నీ తల్లి నాలుగో మాటగా నా దేవా నా దేవా నన్ను నేల చెయ్యి విడిచితివి ఐదోమాటగా దప్పికొనుచున్నాను ఆరో మాటగా సమాప్తమైనది ఏడవమాటగా తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను అని పలికి సిలువపై ప్రాణం విడిచినట్లు వారు వెల్లడించారు. మానవులు చేసే పాపాలను ఆయన స్వరక్తంలో కడిగి పరిశుద్ధపరిచి పరలోకములో ఆయనతో పాటు ఆయన నమ్మిన వారిని, ప్రభువును నమ్మిన వారిని పరలోకములో సింహాసనం ఏర్పాటు చేయుటకు లేదా వారి గురించి తన తండ్రికి విజ్ఞాపన చేయుటకు ముందుగా తన శరీరాన్ని భూమిపై వదిలి ఆకాశం లో ఉన్న తన తండ్రి వద్దకు వెళ్లేందుకు ప్రాణ త్యాగం చేశారని ఫాదర్స్ తమ విశ్వాసులకు బోధించారు. క్రైస్తవ సోదరిసోదరులందరికి గుడ్ ఫ్రైడే దినోత్సవ సందర్భంగా మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కంబాల శ్రీనివాసరావు....

ప్రజా భూమి గోకవరం

గోకవరం దేవి చౌక్ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. భక్తులు, గ్రామస్తులు , వాహనదారులకు కంబాల శ్రీనివాసరావు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం కావడంతో గత ఏడాది లాగే ఈ ఏడాది కూడా గ్రామాలంలోని పలుచోట్ల ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. ఈ చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రామసేన సంస్థ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం బీజేపీ అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్తి వెంకట రెడ్డి, గుబ్బాలమ్మ గుడి ఆలయ చైర్మన్ ఆచంట రాజు, వైస్ చైర్మన్ సన్యాసిరావు దాసరి ధర్మ రాజు, బత్తుల నానాజీ, నాగ రమేష్, దేవి చౌక్ కమిటీ సభ్యులు, సేవకులు, తదితరులు పాల్గొన్నారు.



# సామర్లకోట లో ఆకట్టుకున్న సిలువ యాత్ర

ప్రజా భూమిసామర్లకోట,

క్రైస్తవ ప్రజల అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే గుడ్ ఫ్రైడే ప్రార్థనలు అన్ని క్రైస్తవ చర్చి లలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో, క్రైస్తవ ప్రజలు నిర్వహించారు. సామర్లకోట ఆర్ సీ ఎం చర్చి ఫాదర్ పీటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన యేసుక్రీస్తు సిలువ యాత్ర పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. రెండువేల సంవత్సరాల క్రితం మానవాళి పాపాల ప్రక్షాళన నిమిత్తం సిలువలో మరణించిన సందర్భాన్ని జ్ఞాపకం చేసుకుంటూ స్థానిక ఆర్సీ ఎం చర్చి వద్దనుంచి స్టేషన్ సెంటర్ వరకు తిరిగి స్టేషన్ సెంటర్ గడియార స్తంభం వద్దనుంచి సిలువ శ్రమలను అనుభవించుచూ యేసుక్రీస్తు పలికిన 7మాటలు యేసుక్రీస్తును సిలువ వెయ్యాలని ప్రజలు చేసిన అల్లరి, పిలాతు తీర్పు, సిలువ శ్రమాలను యువత ప్రత్యేక రూపకం ద్వారా నిర్వహించిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. యేసుక్రీస్తు గా కాకాడ చంద్రశేఖర్, పిలాతుగా సుధాకర్ నటించారు. అలాగే క్రైస్తవ ప్రజలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు దేవాలయాల్లో కూడి ఉపవాసముండి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ గుడ్ ఫ్రైడే ప్రార్థనల్లో వందలాదిగా క్రైస్తవ ప్రజలు దేవాలయాల్లో చేరి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## సరస్వతీ ముత్యాలు చారిటబుల్ ట్రస్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాభూమి అమలాపురం



అంబెద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పేరూరువై జంక్షన్‌వద్ద శుక్రవారం చలివేంద్రం ప్రారంభిం చారు. సరస్వతి ముత్యాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూర్తిఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని బోడసకుర్రు సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి, పేరూరు సర్పంచ్ దాసరి అరుణ దేవిడ్ లు సంయుక్తం గా ప్రారంభించారు. మూడు హై వే రోడ్ల కూడలి లో ప్రారంభించడంతో దాహం తీర్చు కునేందుకు బారీ వాహనాల దారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనే మంచి ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో పులుసు జగదీశ్, మానసిక వైద్యులు డా. గంగరాజు, పేరూరు ఉప సర్పంచ్ కుడుపూడి సత్యనారాయణ,పండు అశోక్ కుమార్,దొంగ కుమార్ అడపా శ్రీను నాతి శ్రీనివాసరావు జల్లి శ్రీనివాసరావు నెల్లి ప్రసాద్, దేవరపల్లి వీరేష్ కుమార్ యెలమిల్లి కొండ తాళ్ళ పల్లేశ్వర రావు తాళ్ల సాంబ మూర్తి, గంటా అరుణ్ కుమార్, గోసంగి సత్యనారాయణ మూర్తి ఎం.వి. వి. సత్యనారాయణ, దాసరి నాగేశ్వరరావు, బొక్కా నాని, ట్రస్ట్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డిని కలసిన అమలాపురం వైసిపి శ్రేణులు



ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షుడుగా నియమితులైన మాజీ ఎం ఎల్ ఏ చిర్ల జగ్గిరెడ్డిని శుక్రవారం అమలాపురం వైసిపి నాయకులు డాక్టర్ పినిపే శ్రీ కాంత్ ఆధ్వర్యంలో కొత్తపేటలో కలసి అభినందనలు తెలిపారు. జిల్లాలో వైసిపిని పూర్వ స్థాయికి తెచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసారు. పార్టీ అధికారంలోకి రాగానే ప్రతీ కార్యకర్తను పార్టీ నాయకుడు జగన్ గుర్తింపు ఇస్తారన్నారని జగ్గి రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్రమణి జడ్ పి టిసి పందిరి శ్రీను మట్టపర్తి నాగేంద్ర మోటూరి సత్తెం కాపు ఉండ్రు వెంకటేశ్వరరావు వివిధగ్రామాల సర్పంచ్ లు ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు తన భవిష్యత్తును తానే నిర్మించుకునే అవకాశాల హరివిల్లు ప్రొఫెషనల్ పాత్ ఫైండర్ యాప్ వెబ్ పేజీల ఆవిష్కరణ



ప్రజాభూమి అమలాపురం

అంబెద్కర్ కోనసీమ జిల్లాలో అమలా పురం స్థానిక ఎర్రమిల్లి వారి వీధిలో గల లీడ్ ద లైవ్స్ ( ఎస్ ఎస్ ఆర్ ఎల్ టి ఎల్ ట్రైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్) కార్యాలయంలో శుక్రవారం ప్రొఫెషనల్ పాత్ ఫైండర్ – కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 ప్రొఫెషన్స్ కు సంబంధించిన పూర్తి వివరాలు గల వెబ్ పేజ్ లను కంపెనీ సీఈఓ, వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఇంటర్నేషనల్ యూత్ ఐకాన్ డా.సాంబ శివ రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్ డిగ్రీ తర్వాత చదువు ఎటువైపు కోర్సు లేదా కాలేజీలను ఎలా ఎంచుకోవాలి, ఒక కెరీర్ ని ఎంచు కున్నాక వాటికి సంబంధించిన రోల్స్ అండ్ రెస్పాన్సిబులిటీస్, ఆ ప్రొఫెషన్ కి అవసరమైనటువంటి స్కిల్స్ ఏమున్నాయి, శాలరీ ఎలా ఉంటుంది, గ్రోత్ ఎలా ఉంటుంది. అనే విషయాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఎస్ ఎస్ ఆర్ ఎల్ టి ఎల్ యాప్ లో పొందుపరచబడ్డాయని, వీటిని అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఉచితంగా అందిస్తున్నామని, సంస్థ ఎండి డాక్టర్ శాంతి స్వరూప్ పేర్కొన్నారు. విద్యార్థి తన భవిష్యత్తును తానే నిర్మించుకునే అవకాశాలను పొందుపరిచిన సెమినార్ ను5 మే 2025 న ఉచితంగా నిర్వహిస్తున్నామని, వివరములకు కోఆర్డినేటర్స్ ఉంగరాల సింధు లహరి, నామన ప్రసన్న, శ్రీ సత్య లను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి సాంకేతిక సహాయాన్ని అందించిన సౌజన్య, యువశ్రీ ని సాంబశివరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు సృజన, కళ్యాణి, కే. సత్య, బాల త్రిపుర సుందరి, భవాని, వనిత, నాగేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ టాపర్ని సత్కరించిన రవాణాధికారి శ్రీనివాస్.

ప్రజాభూమి,కాజులూరు.



ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో టాపర్ గా నిలిచిన వెంకటేష్ ని కోనసీమ జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ అభినందించి, సత్కరించారు. కాజులూరు మండలం కుయ్యేరు గ్రామానికి చెందిన చల్లా వెంకటేష్ రామచంద్రపురం పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి 1000మార్కులకుగాను 982 మార్కులు సాధించాడు. ఈ సందర్బంగా కోనసీమ జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం వెంకటేష్ స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి 982 మార్కులు సాధించడం కష్టసాధ్యమని వెంకటేష్ కృషిని ప్రసంసించారు. ఎంసెట్ లో మంచి ర్యాంక్ సాధించాలని ఈసంధర్బంగా ఆయన అకాంక్షించారు. వెంకటేష్ తండ్రి కాయగూరలు విక్రయిస్తూ కుటుంబపోషణ కొనసాగిస్తున్నారు. ఈ సందర్బంగా సరస్వతీపుత్రుణ్ణి కన్న తల్లితండ్రులను కూడా శ్రీ నివాస్ సన్మానించారు. ఈ సందర్బంగా తండ్రికి హెల్మెట్ జ్ఞాపికగా జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ అందించారు. రహదారి బాధ్యత ఒక సామాజిక బాధ్యతని ఇది విద్యార్థిదశ నుండి, ప్రతీ కుటుంబం నుండి ప్రారంభం కావాలని తప్పనిసరిగా వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ని భారంగా కాకుండా బాధ్యతగా భావించాలని అదేవిధంగా 18 సం:లు పూర్తయిన తరువాత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన పిమ్మట మీ కుమారుడికి మోటార్ బైక్ ఇవ్వాలని ఈ బాధ్యత తల్లితండ్రులదే అని, విద్యార్థి క్షేమం కన్నా ఏదీ ముఖ్యం కాదని జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ హితవు పలికారు.

## కోనసీమ లో సఖ్యత లేని కూటమి

### టిడిపి నాయకులపై జనసేన ఎం ఎల్ ఏ గిడ్డి సత్యనారాయణ ఆగ్రహం

ప్రజాభూమి అమలాపురం

అంబెద్కర్ కోనసీమ జిల్లాలో కూటమి శ్రేణుల లో పొంతన కుదరడంలేదనే సంకేతాలు వెలువడుతున్నాయి. పి గన్నవరం నియోజకవర్గంలో జనసేన టిడిపి బిజెపి పార్టీ లమద్య ప్రారంభంనుండి విబేధాలు తలెత్తు తునే ఉన్నాయి. కొంతమంది నాయకులు తమ ఆది పత్యం కొనసాగాలనే పట్టుదలతో ఉంటు లేని పోని ఆరోపణలు లేవనెత్తడం కారణంగా కూటమిలో సఖ్యత లోపించిందని టిడిపి నాయకులే చెబుతున్నారు. ఎం ఎల్ ఏ ని అభివృద్ధి పనులు చేయనీయకుండా అడ్డుపడుతున్నారని జన సైనికులు ఒక ప్రక్క ప్రచారం చేస్తున్నారు. ఇటివల కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల కు శ్రీ కారంచుట్టింది. ఈ నేపద్యంలో రాష్ట్రంలో మార్కటింగ్ చైర్మన్ పదవులను ప్రకటించింది. జనసేన అధికారంలో ఉన్న నియోజకవర్గాల లోని మార్కెట్ కమిటిలకు జనసేనపార్టీ నాయకులకు ఇవ్వాలని టిడిపి అధికారంలో ఉన్న ని యోజక వర్గాల లో ఉన్న మార్కెట్ కమిటీలకు టిడిపి నాయకులనే ఎంపిక చేసుకోవాలని అధిష్టానం నిర్ణయించి పనిచేసే సీనియర్ల పేర్లు ఎంపిక చేసుకొని సూచించాలని తెలిపింది. ఆ దిశగా అంబాజీపేట మార్కెటింగ్ కమిటికి చైర్మన్‌ని నియమించేందుకు గన్నవరంలో జనసేన పార్టీ ఎంఎల్ఏ గిడ్డిసత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సమావేశం అయ్యారు ఆ రోజే జనసేన కార్యకర్తలు అయినవిల్లి మండలంలో దాడి చేయడం జరిగింది దెబ్బలు తిన్న వ్యక్తిని అమలాపురం ఆసుపత్రిలో చేర్చడం ఆవ్యక్తిని జనసేన నాయకులు ఎం ఏల్ ఏ పరామర్శించడం జరిగిన సంఘటనపై స్పందించడం జరిగింది. పరిస్థితిని అధిష్టాన వర్గం ముందుంచారు. ఇదిలా వుండగా టి డిపి అధిష్టాన వర్షం అయినవిల్లికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు చిట్టూరి శ్రీనివాసరావు చౌదరిని ప్రకటించడంతో ఎం ఎల్ ఏ గిడ్డి సత్యనారాయణ టిడిపి తన ప్రమేయం లేకుండా ఏక పక్ష నిర్ణయం తో వ్యవహారించి నాలుగుపేర్లు ఎంపిక చేసుకున్నందుకు తనకు సమాచారం ఇవ్వకుండా సమావేశం ఏర్పాటు చేసుకున్నందుకు ఎం ఎల్ ఏ ను కలవా డానికి వెళ్లిన టిడిపి నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఈ నేద్యంలో నియోజకవర్గం లో పరిస్థితి ని కూటమి పెద్దలముందు పెట్టి క్రమశిక్షణ చర్యలు గైకొనాలని కోరినట్టు సమాచారం.

## సమష్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం



ప్రజాభూమి , కాజులూరు.

తమ న్యాయమైన సమష్యలు ప్రభుత్వం సత్వరమే పరిస్కరించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఉపాదిహామీపథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఆందోళలకు దిగారు. ప్లేకార్డులతో ప్రదర్శనలు చేస్తూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సంఘ నాయకుడు కట్టా నాగరాజు, కట్టా లోవరాజు, సత్యనారాయణ, చిన్నారి అప్పారావు, లక్ష్మీ తదితరులు మాట్లాడుతూ తమ డిమాండ్ల పరిష్కారం కోసం గత కొద్దిరోజులుగా ఆందోళనలు చేపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవం లేదన్నారు. దీనిపై శుక్రవారం పెన్ డైన్ నిర్వహించి నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 28 వ తేది నుంచి నిరవదిక సమ్మెకు దిగుతామన్నారు. నమ్మె నోటీసును ఎంపీడిఓ జే .రాంబాబుకు అందజేసారు.



## మున్సిపల్ కౌన్సిలర్ల మద్దత్తు కోసం జనసేన శ్రేణులు



ప్రజాభూమి, రామచంద్రపురం .

రామచంద్రపురం పట్టణంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్ మద్దత్తు కోరుతూ జనసేన పార్టీ శ్రేణులు గత రెండు రోజులుగా తమ తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అయితే పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్లు మద్దత్తు కోసం ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు రహస్య మంతనాలు జరుపుతున్నారన్న సమాచారంతో తాము మాత్రం ఏమీ తక్కువ కాదని జనసేన పార్టీ శ్రేణులు ఇందుకోసం సిద్ధమయ్యారు.దీంతో ఆపార్టీ శ్రేణులు రామచంద్రపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్ళి పట్టణంలో జరుగుతున్న పరిణామాలపై సమావేశమై తొలుత కొంతసేపు చర్చించారు.అనంతరం ఆయన స్పష్టమైన ఆదేశాలు మేరకు,జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ అధ్యక్షతన రామచంద్రపురం పట్టణంలో మున్సిపాలిటీ పరంగా జనసేన పార్టీకి సంపూర్ణ మద్దతును తెలియజేయాలని,4వవార్డ్ కౌన్సిలర్ పాలపర్తి శ్వేతా పావని మధు, ,2వ వార్డు కౌన్సిలర్ మీనా ప్రియాంక సుధీర్ ,8వ వార్డు కౌన్సిలర్ భావాల మంగామణి వీరభద్రరావు , పదో వార్డ్ కౌన్సిలర్ తోట అమ్మాజి, తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ కోట శ్రీకన్య లను కలిసి మద్దత్తుకోరారు. అలాగే పట్టణంలో ప్రముఖులు గడి గోవిందు ,ఆర్టోష్ కంపెనీ అధినేత వర్మ, తదితరులను సైతం కలిసి జనసేన పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, వడ్డీ సత్యనారాయణ ,అక్కిరెడ్డి శ్రీనివాస్ , డి .దుర్గాప్రసాద్, కే. వీరభద్రరావు, పోలిశెట్టి పెదబాబు తదితరులు మద్దత్తు కోరినవారిలో ఉన్నారు.

### ఇదంతా అవిశ్వాసం కోసమే నా?

ఇటు టిడిపి అటు జనసేన పార్టీ శ్రేణులు ప్రత్యేకించి పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్లను మద్దతు కోరడం ఇదంతా అవిశ్వాసం కోసమేనా అంటే అవుననే చెప్పాలి.దీంతో రామచంద్రపురం పట్టణంలో గత రెండు రోజులుగా చర్చనీయవలసిందిగా మారింది. వీరు అనుకున్నది సాధిస్తే రానన్న రోజుల్లో మున్సిపల్ చైర్మన్ గిరి కూటమి ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. అయితే 28 మంది కౌన్సిలర్ గల మున్సిపాలిటీకి ఇద్దరు సభ్యులు మరణించడంతో 26 మంది కౌన్సిలర్లు ఉన్నారు .వీరిలో ఒకటి జనసేన, మరొకటి టిడిపి, ఇంకొకటి ఇండిపెండెంట్, కౌన్సిలర్లు ఉండగా ఎన్నికల ముందు టిడిపి తీర్థం పుచ్చుకున్న 6 వార్డుకి చెందిన మరో కౌన్సిలర్ మేడిశెట్టి వెంకటలక్ష్మి టిడిపి ఖాతాలో ఉన్నారు. టిడిపితో జతకట్టడానికి మరో ముగ్గురు కౌన్సిలర్లు సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. అయితే దీంతో ప్రస్తుతం మద్దత్తు కూడగట్టుకోవడానికి టిడిపి జనసేన శ్రేణులు చేస్తున్న ప్రయత్నాలు ఏమేరకు పలిస్తాయో వేచి చూడాల్సిందే.

## నాడు గడ్డి మేసిన వైసిపి పెద్దలు-కూటమి ప్రభుత్వంలో మూగజీవాలకు సంరక్షణ..!

### డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.

ప్రజాభూమి,కాజులూరు.



గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్న గడ్డిమేసిన వైసిపి పెద్దలు అని పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. చేతకాని వైసీపీ పాలనలో 2022లో తిరుపతి పలమనేరు పలుచోట్ల 60 గోవులు చనిపోయిన సౌజన్యం చేశారని నాసిరకం దాన మందులు కొని కొన్నిచోట్ల గోవులు లేకుండా కూడా దాన మందులు కొన్నట్టు లెక్కలు చూపి అనేక అవినీతికి అప్పటి ప్రభుత్వం పాల్పడిందన్నారు .చనిపోయిన గోవులను నిర్ధాక్షిణ్యంగా చెత్తబుట్టలో కూడా వేయడం జరిగిందని తిరుమల పవిత్రతను నాశనం చేయడమే వైసీపీ లక్ష్యంగా భావిస్తుందన్నారు ప్రస్తుత తమ కూటమి ప్రభుత్వం గోశాలలు సంరక్షించే విధంగా మంచి దాణా మంచి మందులు ఇస్తూ సక్రమమైన రీతిలో గోశాల నిర్వహించే దిశగా ప్రయత్నం చేస్తుందని చెప్పారు.అయితే 2024లో వైసీపీ ప్రభుత్వం లో 179 ఆవులు చనిపోతే కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రస్తుతం 40 మాత్రమే చనిపోవడం జరిగిందని వైసిపి వాళ్ళు చేసిన తప్పులన్నీ కూడా కూటమీ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు .ఆవిధానాన్ని మానుకోవాలని డాక్టర్ చప్పిడి సూచించారు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వైసీపీ ప్రభుత్వం పనిచేసింది కావున వారు ఆశిక్ష ఇప్పుడు అనుభవిస్తున్నారని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలియజేశారు కానీ ఈ సమయంలో భూమన కరుణాకర్ రెడ్డిని గోసాలకి ఆహ్వానించినా రాకుండా రోడ్డుపై బైఠాయించి రాద్ధాంతం చేయటం చాలా విడ్డూరంగా ఉందని ప్రకటనలో తెలియజేశారు.

## క్రైస్తవ సమాజం చంద్రబాబు, లోకేష్ కు రుణపడి ఉంటాం

- క్రైస్తవులకు ఈస్టర్ ను పురష్కరించుకొని సీఎం చంద్రబాబు శుభవార్త తెలిపారు
- మాజీ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిరాల జోసఫ్ ఇమ్మాన్యూల్(మ్యాని) ప్రెస్ మీట్

ప్రజాభుమి ప్రతినిధి,మంగళగిరి:

సీఎం చంద్రబాబుకి రాష్ట్రంలో ఉన్న క్రైస్తవులందరి తరఫున, పాస్టర్ల తరఫున కృతజ్ఞతలు తెలుపుకుంటు న్నామని... ఈ రోజు చాలా పవిత్రమైన రోజు. క్రీస్తు పాపవిముక్తి నుంచి రక్షించుటకు ఈ లోకానికి వచ్చింది క్రైస్తవ సత్యం. క్రీస్తు మరణించిన రోజు ఈ రోజు. మూడో రోజు పునరుద్దానుడై లేని ఈ ప్రపంచానికే వెలుగు నిచ్చిన రోజు. అలాంటి పవిత్ర రోజును పురష్కరించుకొని సీఎం చంద్రబాబు పాస్టర్లకు సంబంధంచిన గౌరవ వేతనాన్ని గత సంవత్సరం మే నుంచి నవరంబర్ వరకు రావాల్సిన గౌరవ వేతనాన్ని విడుదల చేసి. వారి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేశారని మాజీ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిరాల జోసఫ్ ఇమ్మాన్యూల్(మ్యాని) ప్రెస్ మీట్ లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువగళం పాదయాత్ర సమయంలో కొంతమంది పాస్టర్లు లోకేష్ ను కలిసి పాస్టర్లకు గౌవర వేతనం ఇవ్వాలని వినతులు ఇచ్చారు. ఆ రోజు నారా లోకేష్ పాస్టర్లకు హామీ ఇచారు. హామీ ఇచ్చిన ప్రకరామే నేడు రూ.30 కోట్లు విడుదల చేసేలా నారా లోకేష్ కృషి చేశారు. గత ఐదేళ్ల పాటు జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశాడు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టాడు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోడం కోసం పవిత్రమైన రోజున సీఎం చంద్రబాబు క్రైస్తవులకు శుభవార్త చెప్పారు. అభిషేకులకు గౌవరవ తనం ఇవ్వాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు గారు 8427 మందికి రూ.35 వేల చొప్పున రూ.30 కోట్లు విడుదల చేశారు. క్రైస్తువుల పట్ల చంద్రబాబుకు ఉన్న గౌవరవాన్ని చాటుకున్నారు. క్రైస్తువల పట్ల చంద్రబాబుకు మంచి విశ్వాసం ఉంది. జగన్ రెడ్డి ఆయన హయాంలో క్రైస్తవులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. జగన్ రెడ్డి, విజయమ్మలు బైబిల్ పట్టుకొని క్రైస్తవులను వృద్ధిలోకి తీసుకొస్తామని మాట ఇచ్చి, క్రైస్తువులు, దళితులను జగన్ రెడ్డి సర్వనాశనం చేశాడు. వారికి సంబంధించిన పథకాలను నాశనం చేశాడు. క్రైస్తువులపై జగన్ కు విశ్వాసం నమ్మకం లేదు. ఏ ఒక్క పని కూడా జగన్ రెడ్డి క్రైస్తువల కోసం చేయలేదు. ఆ నాడు చంద్రబాబు క్రైస్తువల కోసం ఆలోచించి అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. రాజ్యంగ ఫలాలను క్రైస్తవులకు అందజేయాలనే సంకల్పంతో సమాన అవకాశాలు కల్పించాలానే ఉద్దేశంతో క్రైస్తవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.100 కోట్ల నిధులు కేటాయించి క్రైస్తవుల కోసం ఆలోచించిన వ్యక్తి చంద్రబాబు. చంద్రబాబు క్రైస్తవ భవనాన్ని 2 ఎకరాల్లో రూ.10 కోట్లతో నిర్మించాలని నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తే... అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఆ భవనాన్ని నిర్వీర్యం చేశాడు. ఆ భవనం నిర్మించాలని జగన్ రెడ్డికి అనేక సార్లు విన్నవించాం. కానీ దున్నపోతు మీద వాన పడినట్టు జగన్ రెడ్డి వ్యవహరించారు. నేడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మళ్లీ రూ.10 కోట్ల నిధులు విడుదల చేసి ఆ భవనం నిర్మించి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవనం పనులు ఇప్పటికే మొదలుపట్టారు. జగన్ రెడ్డి క్రైస్తవులకు చేసింది శూన్యం. క్రైస్తవుల్లో ఉన్న పేదలకు చంద్రబాబు హయాంలో రూ.50 వేల చొప్పున పెళ్లి కానుక అందజేశారు. అలా 5 వేల మందికి అందజేశారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రూ.లక్ష ఇస్తామని చెప్పి ఉన్న పథకాన్నే రద్దు చేశాడు. జెరూషలేం యాత్రకు రూ.40 వేల ఆర్థిక సాయాన్ని చంద్రబాబు అందజేశారు.

## అగ్ని ప్రమాదాల పట్ల గ్యాస్ సిబ్బందికి అవగాహన

ప్రజాభూమి, పులివెందుల




అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పార్నపల్లి రింగ్ రోడ్డులోని అమరావతి ఫిల్లింగ్ స్టేషన్ , కడప రోడ్డులోని పాల కేంద్రం సమీపంలో ఉన్న హరిప్రియ గ్యాస్ ఏజెన్సీస్ లో పనిచేస్తున్న సిబ్బందికి అగ్ని ప్రమాదముల పట్ల అవగాహన కల్పిస్తూ ఫైర్ పరికరాలను ఎలా ఉపయోగించాలి అని డెమో ద్వారా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సునీల్ కుమార్ వారికి అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పెట్రోల్ పంపు బాయ్స్ , గ్యాస్ గోడౌన్ సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

## ఈ-చెక్ ర్యాలీని విజయవంతం చేయండి

ప్రజాభూమి, పులివెందుల



స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమములో భాగముగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదేశముల మేరకు ఏప్రిల్-2025, ఈ-చెక్ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నియంత్రించండి, శాస్త్రీయంగా వదిలించండి కార్యక్రమము లో భాగంగాశనివారం 10 గంటలకు జరిగే ఈ-చెక్ ర్యాలీ నీ విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రాముడు శుక్రవారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమము పూలంగళ్ళ సర్కిల్ నుండి పార్నపల్లి రోడ్డు మీదుగా ప్రకృతి రెస్టారెంట్ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున సదరు కార్యక్రమములో పుర ప్రముఖులు , పుర ప్రజలు, పాల్గొని కార్యక్రమమును విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.

## కారు బోల్తా పడి యువకుడు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాభూమి,పులివెందుల(సింహాద్రిపురం)



పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం నిడివెల్ల సమీపంలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలు చెప్పి వెళ్తే సింహాద్రిపురం నుంచి పులివెందులకు వెళున్న కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఇందులో నలుగురు ప్రయాణిస్తుండగా శివసాయి అనే యువకుడు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలు కావడంతో కడప రిమ్స్కు తరలించారు. వారు పులివెందుల టౌన్ కు చెందినవారిగా గుర్తించారు. ఘటనా స్థలాన్ని శుక్రవారం, సీఐ రమణ, ఎస్సై రవి లు పరిశీలిస్తున్నారు.

## గుడ్ ఫ్రైడే సందర్బంగా అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణం లోని ఆర్ సి యం చర్చి లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చి లో ప్రార్థనలు చేసిన అనంతరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యం లో ఆయన తండ్రి స్వర్గీయ గోటూరు ఓబన్న జ్ఞాపకార్థం చర్చి లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది గుడ్ ఫ్రైడే రోజున మా తండ్రి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ, టీచర్ రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే

ప్రజాభూమి, పులివెందుల



జీసస్ మహాత్యాగానికి గుర్తే గుడ్ ఫ్రైడే అని ఫాదర్ జాన్ పాల్ అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసుక్రీస్తు భక్తులు శిలువను భుజనా మోస్తూ ఏసుప్రభు కీర్తనలు పాడుతూ గ్రామోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటెన్స్ స్కూల్ నుండి పోలీస్ స్టేషన్ మీదుగా, అక్కడనుండి పాత గంగిరెడ్డి హాస్పిటల్ మీదుగా పూలంగళ్ల సర్కిల్ వరకు ఈ ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా ఫాదర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్పలు మాట్లాడుతూ సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ప్రభువు శిలువపై ప్రాణాలు అర్పించారన్నా రు. సమస్త మానవాళి రక్షకుడిగా ఏసుప్రభువు నిలిచారన్నారు. జీసస్ మహాత్మాగానికి గుర్తే ఈ గుడ్ ఫ్రైడే వేడుకలు అన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే

ప్రజాభూమి పోరుమామిళ్ల :




యేసుక్రీస్తు జననం ప్రజలందరికీ కలిగిన శుభ వర్తమానం అయితే, ఆయన మరణం ప్రజలందరికీ కలి గిన ముక్తిమార్గం. మనవంటినరుడు మనలను ప్రేమించిన ఎడల మన వలన ఏదో ఒక లాభం కోరుతారు. కాని, మనలాంటి నరుల కొరకు పాప పరిహారార్థం యేసుక్రీస్తు తన ప్రాణాన్నే పణంగా పెట్టాడు. అంటే, ఆయనలాంటి పుణ్యుడు కేవలం మానవాతీతుడు. ఆ పుణ్యుడు పాప కూపంలో చిక్కుకున్న మను షుల కోసం తన ప్రాణం పెట్టిన రోజు ను మంచిశుక్రవారం'గా(గుడ్ ఫ్రైడే) ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు అందరూ జరుపుకొంటున్నారని అమగంపల్లి విచారణ గురువులు దేవరాజు పేర్కొన్నారు. కడప జిల్లా కాశినాయన మండలం అమగంపల్లి, వరికుంట్ల,కలసపాడు చెన్నారెడ్డిపల్లి, పోరుమామిళ్లలోని ఆర్.సి.యం చర్చిలో అత్యంత వైభ వంగా గుడ్ ఫ్రైడే ను పురస్కరించు కుని యేసుక్రీస్తు పడిన శ్రమలను, పాటులనుకళ్ళకుకట్టినట్లు,యేసుక్రీస్తును సిలువ మోయు దృశ్యాలు ప్రదర్శించారు అమగంపల్లిలోప్రధాన దేవాలయం నుండి పురవీధుల్లో నుండి శాంతి శిఖరం వరకు రెండు ఈ సిలువ మార్గం కొనసాగింది. అనంతరం ప్రధాన పెద్ద గుడిలో క్రీస్తు కు సిలువ వేసిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంత రం అన్నదానం చేశారు.

## వైభవంగా గంగాభవాని అమ్మవారికి లక్ష కుంకుమార్చన

ప్రజాభూమి ఒంటిమిట్ట:





సిద్ధవటం మండలంలోని మాధవరం-1 పంచాయతీ బంగారుపేటలో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగాభవాని అమ్మవారి 33 వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా. సాయంత్రం 5 గంటల నుండి అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన లక్ష కుంకుమార్చన '(పుణ్యస్త్రీ వ్రతం),కార్యక్రమం వైభవంగా జరిగింది. అనంతరం పూజలో పాల్గొన్న పుణ్యస్త్రీలందరికి అమ్మవారి ప్రసాదంగా మంగళప్రదమైన గాజులు,పసుపు కుంకుమలు అందజేశారు.

## కడప ఉక్కు కాంగ్రెస్ తోనే సాధ్యం కాంగ్రెస్ పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం అత్యంత వెనుకబడినటువంటి రాయలసీమ ప్రాంతంలో ఉన్నటువంటి కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ ము ఏర్పాటు అనే అంశము ఒకటి. ఇందుకు ప్రధాన కారణము 2004 - 2009 మధ్యలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి బ్రాహ్మణి స్టీల్ ప్లాంట్ ను కడప జిల్లాలోని జమ్మలమడుగు ప్రాంతంలో ఏర్పాటు చేయుటకు ప్రయత్నం చేసినారు, అందుకు అనుగుణంగా శంకుస్థాపన కార్యక్రమాలను కూడా నిర్వహించారని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణి యాజమాన్యం ఆర్థికపరమైనటువంటి కేసులలో ఉండటం వలన బ్రాహ్మణి ఉక్కు కర్మాగారం నిలబడిపోయినది అన్నారు. తరువాత రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వము కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ ని ప్రభుత్వం ఆధీనంలో గాని లేదా ప్రభుత్వ ప్రైవేటు సంయుక్త రంగంలో గానీ ఏర్పాటు చేయుటకు తగు హామీని కల్పించినది అన్నారు. దురదృష్టవశాత్తు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో కాంగ్రెస్ ప్రభుత్వం కాకుండా బిజెపి, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడినది అన్నారు. అందుకు అనుగుణంగా కడప జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో శిలాఫలకం కూడా చేశారు అన్నారు. తరువాత కొద్ది కాలానికి అనగా సార్వత్రిక ఎలక్షన్ల ముందు జమ్మలమడుగు నియోజకవర్గంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వ హించారు అన్నారు. తరువాత కొద్ది కాలానికే రాష్ట్రంలో ప్రభుత్వము తెలుగుదేశం నుంచి వైకాపా చేతికి మారినది అన్నారు. వైకాపా ఆధ్వర్యంలో ఏర్పడినటువంటి ప్రభుత్వము అత్యంత త్వరితం గా అనగా ఆరు మాసాల లోపలనే అప్పటి ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం జమ్మలమడుగు ప్రాంతంలోనే మరొకచోట శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించి ప్రసంగిస్తూ ఇది ఎలక్షన్ల ముందు ప్రజలను మభ్య పెట్టే దానికి కాకుండా ఎలక్షన్ల తర్వాత అత్యంత త్వరితంగా ఈ ప్రాంతం మీద ప్రేమ కొద్ది ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం చేస్తున్నటువంటి శంకుస్థా పన అని చెప్పి పేర్కొన్నారు అన్నారు. కానీ వాస్త వానికి నాలుగున్నర సంవత్సరాల సమయంలో ఏమాత్రమేగాని ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం పనులు ముందుకు జరగలేదు అన్నారు. ఉన్న పుణ్యకాలం కాస్తా ప్రైవేట్ సంస్థలతో ఒప్పందాలకు ఇతరత్రా కార్యక్రమాలతోనే కాలం గడిపారు ఆచరణలో మాత్రం విఫలం చెందారు అన్నారు. . సీఎం రమేష్ కడప ప్రాంతం లో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం జరగా లని నిరాహార దీక్ష నిర్వహించారో ఆ ప్రాంతంలో కాకుండా ప్రస్తుతము పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైనటువంటి అనకాపల్లి ప్రాంతంలో రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబడితో మెస్సర్స్ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కానున్నట్లు మంత్రి పార్థసారథి తెలిపారు అన్నారు. పార్థసారథి మాట్లాడుతూ ఇది రెండు దశల్లో 17.8 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో నిర్మాణం జరుగుతుందన్నారు తెలియజేయడం జరిగింద న్నారు. మొదటిదశలో రూ. 55,964 కోట్ల పెట్టుబ డి, రెండో దశలో రూ. 80వేల కోట్ల పెట్టుబడితో నిర్మాణాలు జరుగుతాయని అన్నారు. వీటి ద్వారా 55 వేల ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు అన్నారు. అంటే ఇది కడపకు రావలసినటువంటి స్టీల్ ప్లాంటును అనకాపల్లి ప్రాంతానికి అన్యాయం గాను అక్రమంగాను తరలించినట్లు కాదా? ఇది రాయలసీమ ప్రజలకు జరుగుతున్నటువంటి తీరని ద్రోహం కాదా? రాయలసీమ ప్రాంత ప్రజలు అభిమానం చంపుకొని ఎవరు ఉద్యమానికి ఉద్యమిస్తే వారి వెనక నడిచి మోసపోవడం కాదా? శ్రీ సీఎం రమేష్ కడప జిల్లా బిడ్డ అయి ఉండి కూడా రాజకీయ , వ్యాపార ప్రయోజనాల కొరకు ఈ కడప ప్రాంత ప్రజల యొక్క ఆశలను ఆశయాలను అవకాశాలను తుంగలో తొక్కారు అన్నారు. ఈ రకంగా సీఎం రమేష్ కడప జిల్లాలో కనీసం అడుగుపెట్టే అర్హత కూడా కోల్పోయారు అన్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రజలు గుర్తించాల్సిన అంశం చాలా ఎక్కువగా ఉంది రాష్ట్ర కేంద్రాలలో ఏ ప్రభుత్వం వచ్చిన కోస్తాంధ్ర ప్రాంతాల లో అభివృద్ధి మాత్రం నిలకడగా కొనసాగుతూనే ఉంటుంది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే వెనకబడినటువంటి రాయలసీమ ప్రాంతంలో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది ప్రజలారా విజ్ఞతతో ఆలోచించండి వివేకంతో ప్రవర్తించండి కాంగ్రెస్ పార్టీని ఆదరించండి కులాల గాను, మతాల గాను, వర్గాలుగాను, పార్టీలవారిగాను విడిపోకుండా అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీని ఒక్కసారి ఆదరించి అవకాశం కల్పించండి అభివృద్ధికి మీకు మీరే బాటలు వేసుకోండి అని తెలిపారు.

## పశ్చాతాపమే దైవరాజ్యానికి మార్గం

ప్రజాభూమి పోరుమామిళ్ళ :





యేసుక్రీస్తు జననం ప్రజలందరికీ కలిగిన శుభ వర్తమానం అయితే, ఆయన మరణం ప్రజలందరికీ కలి గిన ముక్తిమార్గం. మనవంటినరుడు మనలను ప్రేమించిన ఎడల మన వలన ఏదో ఒక లాభం కోరుతారు. కాని, మనలాంటి నరుల కొరకు పాప పరిహారార్థం యేసుక్రీస్తు తన ప్రాణాన్నే పణంగా పెట్టాడు. అంటే, ఆయనలాంటి పుణ్యుడు కేవలం మానవాతీతుడు. ఆ పుణ్యుడు పాప కూపంలో చిక్కుకున్న మను షుల కోసం తన ప్రాణం పెట్టిన రోజు ను మంచిశుక్రవారం'గా(గుడ్ ఫ్రైడే) ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు అందరూ జరుపుకొంటున్నారని అమగంపల్లి విచారణ గురువులు దేవరాజు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మారు మనస్సుపొంది చేసినపాపాల ప్రాయశ్చిత్తం కొరకు పశ్చా తాపమే దైవరాజ్యానికి మార్గమన్నారుకడప జిల్లా కాశినాయన మండలం అమగంపల్లి, వరికుంట్ల,కలసపాడు చెన్నారెడ్డిపల్లి, పోరుమామిళ్లలోని ఆర్.సి.యం చర్చి లోఅత్యంత వైభ వంగా గుడ్ ఫ్రైడే వేడుకలు పురస్క రించు కుని యేసుక్రీస్తు పడిన శ్రమలను, పాటులను కళ్ళకుకట్టినట్లు, యేసుక్రీస్తును సిలువ మోయు దృశ్యాలు ప్రదర్శించారు. దారివెంట ఏసుప్రభు నుసిలువతీర్పుఎలాగూ చేశారోఅదికళ్ళకుకట్టినట్లు నాటకీయ%శీ% గాచేయించారు. అమగంపల్లిలోప్రధాన దేవాలయం నుండి పురవీధుల్లో నుండి శాంతి శిఖరం వరకుఈసిలువమార్గంకొనసాగింది. అనంతరం ప్రధాన పెద్ద గుడిలో క్రీస్తు కు సిలువ వేసిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సిలువ ముద్దు కార్యక్రమం జరిగింది. దాదాపు 40 రోజులపాటు ఉపవాసప్రార్థనలనుపురస్కరించుకొని శుక్రవారం గొప్ప శుక్రవారం గా ఆచరిస్తారని ఆయన భక్తులకు సూచించారు. ఈ సిలువ యాగం కార్యక్రమం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకుప్రత్యేక పూజలుదేవుని వాక్యాలతోసాగింది. అనంతరంఅన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో ఆమలజ్యోతి కాన్వెంట్ సిస్టర్స్, ఉపదేశు లు,పెద్దమనుష్యులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఖాజావలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మండలం పుల్లివీడు గ్రామ వాస్తవ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త గొడుగు ఖాజావల్లి ఇటీవల యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది శుక్రవారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, మాజీ పంచాయతీ రాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జునరెడ్డి ఖాజావలి స్వగృహం కి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ పులివీడు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక గట్టి కార్యకర్తను. కోల్పోవడం జరిగిందని. వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్న వీరాభి మాని అని. ఈనెల అనగా ఏప్రిల్ 4వ తేదీ రాత్రి తాను పండించిన మిరప పంటను మినీ ఆటోలో తీసుకుని పోతుండగా అర్ధవీడు పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్సిడెంట్ జరిగి చనిపోవడం జరిగిందని. మిరప పంట సరిగా పండక పండిన పంటకు గిట్టుబాటు లేక నాలుగు లక్షల రూపాయలు . అప్పు కావడం జరిగిందని అతని భార్య ఆవేదనతో అన్నారు. ఖాజావలికి. 10. సంవత్సరాల వయసు కలిగిన ఒక అబ్బాయి. 5. సంవత్సరాలు వయసు గలిగిన మరో అబ్బాయి ఉన్నాడని. ఒక చిన్న రేకుల షెడ్ లో కాపురం ఉన్నాడని వారి కుటుంబానికి ఖాజావలి చనిపోవడం వల్ల వారి కుటుంబం అనాథ కుటుంబం గా మారిందని. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇతని కుటుంబానికి ఆర్థిక సహాయం మరియు అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, మస్తాన్, బాబు, గురువిరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డి సి సి జిల్లా సెక్రెటరీగా అమర్నాథ్ రెడ్డి నియామకంకొత్త కమిటీ సభ్యులకు ఆదేశాలు అందజేత

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం



కడప జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త కార్యవర్గాన్ని నియ మిస్తూ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిలా రెడ్డి ఆమో దించిన ఆదేశాలను, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి బ్రహ్మంగారి మఠానికి చెందిన ఎస్. అమరనాథ్ రెడ్డిని డిసిసి జిల్లా సెక్రెటరీగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ సభ్యులందరూ పార్టీ పటిష్టత కోసం నిబద్ధతతో పనిచేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, పులివెందుల, జమ్మలమడు గు, కమలాపురం సమన్వయకర్తలు ధ్రువకుమార్ రెడ్డి,, శివ మోహన్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ సయ్యద్ ఖాజా మైనుద్దీన్, శ్యామలమ్మ, గౌరీ దేవి, స్టేట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫిక్ ఖాన్, హరి ప్రసాద్, పి.డి. సంజయ్ కాంత, షేక్ నీలం, సిద్ధిక్, ముబారక్, పాల్గొన్నారు.

## మే 10 వరకు ఎస్సీ కార్పొరేషన్ రుణ దరఖాస్తు గడువు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

ఎస్సీ కార్పొరేషన్ తరపున రుణాలకు దరఖాస్తు చేసుకునేందుకు మే 10వ తేదీ వరకు గడువు ఉందని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి వెబ్సైట్లో రుణాలకు దరఖాస్తు చేసుకుని అవకాశం కల్పించారని చెప్పారు. లబ్ధిదారుడు రాష్ట్రానికి చెందిన వాడై ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. వయోపరిమితి 21 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండడంతో పాటు బిపిఎల్ కేటగిరీ కింద ఉండాలన్నారు. స్వయం ఉపాధి పథకాలలో రవాణా రంగానికి దరఖాస్తు చేసుకునేవారు డ్రైవింగ్ లైసెన్సు, జనరిక్ ఔషధ దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారు బీఫార్మసీ /డి ఫార్మసీ/ ఎంఫార్మసీ ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. దరఖాస్తు పరిశీలన అనంతరం అర్హులకు రుణాలు అందజేస్తామన్నారు. యూనిట్ కాస్ట్ లో ఐదు శాతం దరఖాస్తుదారుడు చెల్లిస్తే, 45 శాతం బ్యాంకు రుణం 50% రాయితీని ఎస్సీ కార్పొరేషన్ తరపున అందజేస్తామని చెప్పారు. అర్హులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయండి

### - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో కిడ్నీ డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు విజయవాడలో వైద్య, విద్యా ఆరోగ్య శాఖ మంత్రి సత్యాకుమార్ ను బీజేపీ జిల్లా కార్యదర్శి హరినారాయణ తో కలసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని చెప్పారు. డ్రైనేజి సమస్య, శానటరీ పనులు, హాస్పిటల్ పవర్ సమస్య, ఈఎన్టి కి సంబందించిన పరికరాలు, బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్, కొత్త పోస్టుమార్టం రూమ్, ఆక్సిజన్ స్టోరేజ్ తో పాటు ఆపరేటర్ ఉద్యోగులను నియమించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో నే ఆసుపత్రి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినట్లు తెలిపారు.

ప్రజాభూమి



## ఉద్యానవనానికి శ్రీకారం పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల డంపింగ్ యార్డ్ ఎస్ డబ్ల్యూ పిసి ద్వారా ఉద్యానవనానికి శుక్రవారం శ్రీకారం చుట్టినట్లు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరుమామిళ్ల డంపింగ్ యార్డ్ ఎస్ డబ్ల్యూ పిసి కింద దాదాపు అర్ధ ఎకరం భూమిలో ఉద్యానవనానికి శ్రీకారం చుట్టినట్లు తెలియజేశారు. బోరు, మోటారు బిగించి మామిడి, బత్తాయి, జామ, సపోటా, ఉసిరి, నేరేడు పండ్లు తదితర పండ్లతోటను ఏర్పాటు చేయదలసినమని శుక్రవారం ఆ భూమిని క్లీన్ చేసి ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఉద్యానవనం ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ షరీఫ్ పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజా భూమి, రామచంద్రపురం



జాతీయ సాంఘిక సేవ పథకం లో భాగంగా శ్రీ వెంకటేశ్వర పశువైద్యశాల విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రామచంద్రాపురం మండలం నెన్మురు గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. నెన్మురు గ్రామ సర్పంచి అనసూయమ్మ, ఎంపీటీసీ,గ్రామస్తులు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో దాదాపు 200 పశువులకు సాధారణ చికిత్స లు, పిడుదులు ,గోమారుల నివారణకు మందుల పిచికారి చేశారు. దాదాపు 75 పశువులకి గర్భకోస వ్యాధులకు చికిత్సలు, 50 దూడలకు నట్టల నివారణ, 10 పశువులలో శస్త్ర చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా పశువైద్యాధికారి డాక్టర్. ఏ రవి కుమార్. ఉప సంచాలకులు, తిరుపతి, సహాయ సంచాలకులు చంద్రగిరి, మండల పశువైద్యధికారి డాక్టర్ ఎం జయకిషోర్ , పశువైద్య సహాయుకులు యుగంధర్, సోమశేఖర్, రాజశేఖర్,బాల చంద్ర , దామోదరం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యులు సహాయ ఆచార్యులు పశువైద్య విద్యార్థులు , పాడి రైతులు పాల్గొన్నారు

## నిండు ప్రాణాలు కాపాడిన ట్రైనీ ఐపిఎస్

ప్రజాభూమి, రామచంద్రపురం



ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిన ఓ మెడికల్ విద్యార్థి నిండు ప్రాణాలను కాపాడి బంధువులకు అప్పచెప్పిన ఘటన రామచంద్రపురం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతిలోని ఎస్వీ మెడికల్ కళాశాలలో నంద్యాలకు చెందిన విద్యార్థి మూడవ సంవత్సరం చదువుతున్నాడు. ఆ విద్యార్థి జీవితంపై విరక్తి చెంది గురువారం రాత్రి రామచంద్రపురం మండలంలోని పి వి పురం అడవి ప్రాంతంలో ఓ మామిడి తోటలో ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తోటి విద్యార్థులకు సమాచారం తెలిపారు. వెంటనే ఆ విద్యార్థులు రామచంద్రపురం మండల పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై స్పందించిన ట్రైనీ ఐపీఎస్ బొడ్డు హేమంత్ 20 నిమిషాలలో ఫోన్ ట్రేస్ ఔట్ చేసి తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఆ విద్యార్థి నిండు ప్రాణాలను కాపాడి బంగారు భవిష్యత్తుపై ప్రతి విద్యార్థి తమ సమస్యలను తల్లిదండ్రులతో, స్నేహితులతో, సన్నిహితులతో సమస్యలు తెలియపరచి పరిష్కార దిశగా ధైర్యంగా ముందుకు వెళ్లాలని, అన్ని సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాకూడదని విద్యార్థికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం తిరుపతిలోని సమీప బంధువులకు అవి విద్యార్థిని అప్పచెప్పారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐపీఎస్ హేమంత్ ను, రామచంద్రపురం పోలీస్ సిబ్బందిని తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ అభినందించారు.

## అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గ్యాస్ ప్రమాదాలపై అవగాహన


ప్రజాభూమి మార్కాపురం



అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా తర్లపాడు రోడ్డులోని భారత్ గ్యాస్ గోడౌన్ నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. గోడౌన్ నందు సంభవించు అగ్ని ప్రమాదాల గురించి మరియు ముందస్తు జాగ్రత్త చర్యలను అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి వివరించడం జరిగింది. ఏదైనా గ్యాస్ లీకేజ్ ఫైర్ సంభవిస్తే దానిని ఏ విధంగా ఆపివేయాలో అక్కడ ఉన్న సిబ్బందికి మరియు గ్యాస్ డెలివరీ బాయ్స్ కి డెమో ప్రోగ్రాం ద్వారా చేసి చూపించడం జరిగింది. అదేవిధంగా గ్యాస్ గోడౌన్ యాజమాన్యానికి జాగ్రత్త చర్యలను తెలియజేయడం జరిగింది. అవి 1) గోడౌన్ కింద మరియు పై భాగాలలో వెంటిలేషన్ సరిగా ఉండే విధంగాచూసుకోవాలనిసూచించడం జరిగింది. 2) గోడౌన్ కు ఎటువంటి ఎలక్ట్రిసిటీ సప్లై లేకుండా ఉండాలని చెప్పడం జరిగింది. 3) అదేవిధంగా అక్కడ ఉన్నటువంటి ఫైర్ పనిచేసే విధంగా మరియు ఫైర్ బకెట్స్ నందు తగినంత ఇసుక మరియు నీరు ఉండే విధంగా ఎప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలని తెలియజేయడం జరిగింది. 4) గోడౌన్ పరిసర ప్రాంతాలలో సిగరెట్ బీడీ వంటి వాటిని తాగకుండా నో స్మోకింగ్ బోర్డ్స్ ను ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. 5) గ్యాస్ డెలివరీ బాయ్స్ కు గ్యాస్ సిలిండర్ఫుల్ డెలివరీ చేసేటప్పుడు సిలిండర్ను ఒకసారి చెక్ చేసుకుని డిస్ట్రిబ్యూషన్ చేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా వాసన్ గాని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది. సిబ్బందికి కరపత్రాలను పంచి అందులోని జాగ్రత్తల గురించి మరి ఒకసారి వారికి వివరించడం జరిగింది.

## సీఐ ను కలిసిన వైసీపీ నేతలు

ప్రజాభూమి, వేంపల్లె




వేంపల్లె పోలీస్ స్టేషన్ కు నూతనంగా విచ్చేసిన సీఐ నరసింహులు ను వైసీపీ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం వైసీపీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఉమర్, పులివెందుల నియోజకవర్గ వైసీపీ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు షేక్. రఫి, ఆలీ, ఇబ్రహీంలు పోలీసు స్టేషన్ లో ఉన్న సీఐ నరసింహులు ను శాలువతో సత్కరించారు. శాంతి భద్రతలను కాపాడాలని సీఐ ను వారు కోరారు. అలాగే వేంపల్లె పట్టణంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని ట్రాఫిక్ పై కూడ ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. పులివెందుల నుండి వేంపల్లెకు రావడం సంతోషంగా ఉందన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా ఎస్పీ

### పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ

ప్రజాభూమి మార్కాపురం



పెద్దారవీడుపోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరునుక్షేత్రస్థాయిలోపరిశీలించడానికి పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శుక్రవారం ఉదయం తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, స్టేషన్ లోని వివిధ గదులను పరిశీలించి, పరిసరాలు ఎల్లప్పుడూ ఆహ్లాదంగా ఉండే విదంగా చూడలని. అక్కడ సిబ్బందితో సమావేశము అయ్యి స్టేషన్ పరిధిలో నేర మరియు శాంతి భద్రతల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా ఎటువంటి నేరాలు జరుగుతున్నాయి, వాటిని నియంత్రించటానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో ఆరాతీసి, నేరాల కట్టడికి తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు తెలియజేశారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అందరితో కలిసి కూర్చుని తేనీరు సేవిస్తూ సిబ్బంది విధినిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. విచారణలో ఉన్న కేసుల యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చితెలుసుకున్నారు. దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మహిళలు, చిన్నారుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టిసారించాలనితెలియచేసినారు స్టేషన్ పరిధిలో గ్రామాలలో పోలీస్ అధికారులు తరచూ పర్యటిస్తూ అక్కడి సమస్యలను పరిష్కరించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, దొంగతనాలు, గొడవలు నివారణ కొరకు పాత నేరస్తుల, చెడు నడత వారి యొక్క కదలికలపై నిఘా ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్, ఫ్రెండ్లీ పోలిసింగ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసంఇతరశాఖల సమన్వయముతో ప్రత్యేక రోడ్డు భద్రత చర్యలను తీసుకోవాలని, రహదారులపై గతంలో ఎక్కువగా ప్రమాదాలు సంభవించిన ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, డేంజర్ బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు జరగకుండా వాహనాలకు రేడియం స్టిక్కర్స్ అతికించుకునే విధంగా వాహనదారులకు మరియు ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై గ్రామాలలో కూడా అవగాహన కల్పించాలని మరియు అధికారులకు పలు సూచనలు చేసినారు. నేరాల నియంత్రణ మరియు శాంతిభద్రతల దృష్ట్యా మార్కాపురం చెందిన ఎన్ ఎస్ కాలేజీ వ్యవస్థాపికుడు నాదెండ్ల చంద్రమౌళి అందజేసిన డ్రోన్ కెమెరాను జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలోఅసాంఘికకార్యకలాపాలకు, నేరాల నియంత్రణ కొరకు, శాంతిభద్రత దృష్ట్యా ఉపయోగించాలని జిల్లాఎస్పీ సూచించారు. అనంతరంమార్కాపురంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పి యు. నాగరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, వైపాలెం సిఐ ప్రభాకర్, ఎస్సై అనిల్ కుమార్ మరియు సిబ్బంది ఉన్నారు.

## వక్ఫ్సవరణ బిల్లువ్యతిరేకంగా ధర్నా నిర్వహించిన ముస్లింలు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం లౌకిక, రాజ్యాంగ, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా తెచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025 కు వ్యతిరేకంగా ఈ రోజు ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు మార్కాపురం వక్ఫ్ పరిరక్షణ సమితి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యం లో జామియా మసీదు నుండి గోడ గడియారం,దోర్నాల బస్టాండ్,కంబం సెంటర్ మీదుగా ఆర్డిఓ ఆఫీసు వరకు భారీ శాంతి ర్యాలీకి మార్కాపురం డివిజన్ నలుమూలల నుండి విచ్చేసిన కుల మతాలకు,పార్టీలకు అతీతంగా లౌకిక వాదులు, ప్రజా సంఘాలు సీపీఎం, సీపీఐ, ప్రజాస్వామ్య వాదులు, %ాజ ా దీజ% నాయకులు, క్రిష్టియన్ సోదరులు, ముస్లింలు వేల సంఖ్య లో పాల్గొన్నారు. లౌకిక,ప్రజాస్వామ్య, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన చట్టాన్ని సంఖ్యాబలంతో ఆమోదించడం సిగ్గుచేటని నిన్న సుప్రీం కోర్టు తాత్కాలిక తీర్పుతో ఈ చట్టం రాజ్యాంగానికి వ్యతిరేకమని రుజువైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నల్ల చట్టాన్ని వెనక్కు తీసుకోవాలని, ఇకనైనా రాష్ట్రంలోని భాజపా మిత్రపక్షాలు కూడా రాజ్యాంగ వ్యతిరేక వైఖరి విడనాడి ఈనల్లచట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీ తీర్మానం చేయాలని డిమాండ్ చేశాలరు. నిన్న సుప్రీం కోర్టు ఇచ్చిన తాత్కాలిక తీర్పు న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచిందని, తుది తీర్పు ద్వారా ముస్లింలకు న్యాయం జరుగు తుందని ఆశాభావం వ్యక్తం చేసిన జేఏసీ నాయకులు వక్ఫ్ రక్షణ, రాజ్యాంగ రక్షణకై ఎలాంటి త్యాగానికైనా సిద్ధం అని స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ చట్టం వెనక్కి తీసుకునే వరకు నిరసనలు కొనసాగిస్తామని మార్కాపురం వక్ఫ్ పరిరక్షణ సమితి జేఏసీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ముఫ్తీ అబ్దుల్ రహమాన్, కో కన్వీనర్ లు కరిముల్లా, యమ్ పిజె జిల్లా నాయకులు రసూల్, హాఫీజ్ అయూబ్ ఖాన్, ఐవైయమ్ రాష్ట్ర నాయకుడు ఇస్మాయిల్, ముతవల్లీల అధ్యక్షులు సఫ్దార్అలీ బేగ్, సిపిఐ నాయకులు అందె నాసారయ్య,సిపిఎం నాయకులు సోమయ్య, రఫీ ఎస్ టి బి సి. ఎస్స మైనారిటీల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత గుంట్ల బాబు, మసీదుల ముతవల్లీలు, ఇమామ్ లు, తదితరులు పాల్గొన్నారు

## మే డే ని ఘనంగా నిర్వహించుకోవాలి- ఏఐటియూసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసి.బాదుల్లా

ప్రజాభూమి, వేంపల్లె



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పిడికిలి బిగించి కార్మిక హక్కుల రక్షణ కోసం మేడే రోజున ప్రతినబూనుతోందని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసి. బాదుల్లా తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బళ్లారపు రామాంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించి గోడపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులు, సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా కనుమరుగు అవుతున్నాయని రక్తం చిందించి సాధించిన కార్మిక చట్టాలు కళ్లెదుటే ఆవిరవుతున్నాయని కొత్తహక్కులు, నూతన సంక్షేమ పథకాలు సాధించడం మాటేమో కానీ ఉన్న హక్కులు,సౌకర్యాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యత ఉన్నదన్నారు. శ్రామికవర్గ హక్కుల దినంగా యావత్తు ప్రపంచ కార్మికవర్గం 139వ మేడేను జరుపుకొంటోందని కార్మికవర్గ హక్కుల పరిరక్షణ కోసం కర్తవ్య దినంగా నూతన హక్కుల సాధన వ్యవస్థలు, పాలకులు మారుతుంటే కార్మికుల హక్కులు, సంక్షేమ చట్టాలు మరిన్ని అమలు కావాల్సి ఉండగా దానికి విరుద్ధంగా నేడు పరిస్థితి మారుతోందని ప్రస్తుత పాలకుల విధానాలు పాత హక్కులన్నీ హరించివేస్తుండడం కార్మికులను కలవరపరుస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, కార్మిక విధానాలు దేశ వ్యాప్తంగా కార్మికవర్గాన్ని ఆందోళనలకు గురి చేస్తున్నాయని 8 గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధాన అమలుకు పారిశ్రామిక వేత్తలు పూనుకుంటున్నారని సమానపనికి సమాన వేతనం చట్టాలు అమలు కావడం లేదని కార్మికులు వాపోతున్నారాణి తెలిపారు. భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బాలాజీ, దస్తగిరి, బాబు, కృష్ణయ్య, సిద్దయ్య, చలపతి, ఆర్కే వ్యాలి ట్రిపుల్ ఐటీ యూనియన్ నాయకులు రత్నమయ్య, ప్రసాదు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి నాయుడు పల్లి- శానంబట్లలోమహిళల తో ముఖాముఖి లో పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డి..!





ప్రజాభూమి,చంద్రగిరి:

చంద్రగిరి మండలం పరిధిలోని పిచ్చి నాయుడుపల్లి, శానంబట్లపంచాయతీలో, పులివర్తిసుధారెడ్డిమహిళలతో ముఖాముఖి కార్యక్రమంచేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికసమయంలోఇచ్చిన హామీలనునెరవేరుస్తున్నామని, అలాగేపంచాయతీలో ఇతర సమస్యలు ఏవైనాఉంటే,మాదృష్టికితీసుకువస్తే ఎమ్మెల్యేతోమాట్లాడి పరిష్కారానికి కృషిచేస్తానని ఆమె తెలిపారు. మహిళలు పొదుపు సంఘాలలో ఏ విధంగాఆర్థికంగా ఎదగవచ్చునోతెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,ఐటీ శాఖ మంత్రినారా లోకేష్ ముందు చూపుతో మహిళలకు స్వయం ఉపాది , అవకాశాలు ,కల్పించాలనిఉద్దేశంతోకూటమి ప్రభుత్వం ముందుకువెళుతున్నదని ఆమె తెలిపారు. కేంద్రరాష్ట్రప్రభుత్వాల సహకారంతోమహిళలకు స్వయం ఉపాధి క్రిందఉచిత టైలరింగ్,సిల్క్‌డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూపంచాయతీలోని డ్రైనేజ్,వాటర్ ట్యాంక్ఇంటి పట్టాలు, తదితర సమస్యలు ఉన్నాయని పులివర్తి సుధా రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరికి,అందేలాగాచర్యలు తీసుకుంటామని ఆమెఅన్నారు. త్వరగాపరిష్కారమయ్యే పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి,సమస్యనుపరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు,రమేష్ రెడ్డి,గౌస్ బాషా,ప్రవీణ్ రాయల్,తులసి రెడ్డి,మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,మునిరత్నం రాయల్,వినోద్ కుమార్ రెడ్డి,కాపు వీధి సునీల్, డిస్ గోపి,శంకర్,మన్సూర్,కేకే మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి:మేకల తిరుమలరెడ్డి

ప్రజా భూమి, రామచంద్రపురం

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ సాగు వైపు మొగ్గు చూపాలని రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాయలచెరువు గ్రామంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడకానికి స్వస్తి పలికి కషాయాలతో పూర్వ పద్ధతులు పంటలను సాగు చేయడం ద్వారా భూమి ఆరోగ్యంగా ఉంటుందని తద్వారా పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా ప్రజలు కూడా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందటానికి వీలుంటుందని చెప్పారు. ఇండ్ల వద్ద పెరటి తోటలు సాగు చేసి ఇంటి వాడకానికి కూడా ఆకుకూరలు కూరగాయలను పండించుకోవచ్చని పేర్కొన్నారు. మన పెద్దలు ఆకులు అలములు తో సాగు చేసి వాటి ద్వారా పండించిన పంటలను ఆహారంగా తీసుకునేటప్పుడు 100 సంవత్సరాలు పైన జీవించేవారని గుర్తు చేశారు. అనంతరం ఎంటీ




రంగయ్య ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై అవగాహన కల్పిస్తూ ప్రకృతి వ్యవసాయ సాగు విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ప్రతినిధులు లాలమ్మ, సుబ్రమణ్యం రెడ్డి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677